RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 139 మంగళవారం, నవంబర్ 10, 2026 , పేజీలు - 12 వెల : 2/-

హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ జీసీసీ

లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో దూసుకెళ్తున్న ఐటీ రంగం

- 100 మిలియన్ డాలర్ల పెట్టుబడులు
- ఏఐ, డేటా ఇంటెలిజెన్స్‌పై ప్రత్యేక దృష్టి
- హైదరాబాద్‌లో 515కు పైగా జీసీసీలు
- కేవలం సేవలకే పరిమితం కాకుండా.. ఆవిష్కరణలకు కేంద్రాలుగా



హైదరాబాద్: హైదరాబాద్ అంతర్జాతీయ ఐటీ, టెక్నాలజీ హబ్‌గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ప్రపంచ స్థాయి సంస్థలు నగరంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుం డగా.. తాజాగా అమెరికాకు చెందిన స్ప్లాష్‌బీఐ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ప్రారంభించింది. డేటా ఇంటెలిజెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో సేవలందించే ఈ సంస్థ కొత్త కేంద్రం ద్వారా నగరంలో తన కార్యకలాపాలను విస్తరించనుంది. అమెరికాలోని జార్జియా రాష్ట్రం మిగతా 2లో...

భారీ లావాదేవీలపై నిఘా పెట్టాలి

సైబర్ నేరాలపై సీపీ సజ్జనార్ హెచ్చరిక



హైదరాబాద్, నవంబర్ 9: నగరంలో ఏఐ ఆధారిత సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు జారీ చేశారు. 'నగరంలో ఏఐ ఆధారిత సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో.. బ్యాంకులు, క్విక్ కామర్స్, మొబిలిటీ సంస్థలు, సైబర్ భద్రతా వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలి. మిగతా 2లో...


'దేశద్రోహి' ఆరోపణలపై రాహుల్ ఫైర్!

- తనతో బహిరంగ చర్చకు రావాలని ప్రధాని మోదీకి సవాల్
- ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి బహిరంగ చర్చకు సవాల్
- నాతో చర్చకు వస్తే ఒక్క జవాన్ ముందు మోదీ నిలబడలేరు



న్యూ ఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకల్లో తనపై, ప్రతిపక్షాలపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. తమపై చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు రావాలని మోదీకి సోమవారం మరోసారి సవాల్ విసిరారు. ప్రధానికి గతంలో తాను విసిరిన సవాల్‌కు ఇంకా అలానే ఉందన్నారు. దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను భద్రతా సిబ్బంది నమ్మడం లేదని వారి ముఖ కవళికలు స్పష్టం చేశాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు రాహుల్ గాంధీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. కాగా, ఆదివారం ప్రధాని మోదీ బస్తర్‌లో భద్రతా సిబ్బందితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రతిపక్షాలు దేశద్రోహులు, విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారాయంటూ ఆరోపించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం ఫైర్ అయ్యారు.దేశద్రోహులు ఎవరు? విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నవారు ఎవరు? అనే విషయంపై ప్రధాని మోదీ తనతో చర్చకు రావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మిగతా 2లో...

పెద్ద రాష్ట్రాల్లో యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో ఏపీకి బెస్ట్ ర్యాంక్



అమరావతి, నవంబర్ 09: రాష్ట్రంలో రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ పాలనకు యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ నివేదిక అద్దం పడుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ నివేదికలో ఏపీ రెండో స్థానంలో నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక భద్రత విభాగంలో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. సామాజిక, ఆర్థిక భద్రతలో రాష్ట్రానికి 0.69 స్కోరు వచ్చిందని వివరించారు. ప్రాథమిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత, న్యాయ సేవల ఆధారంగా ఈ ర్యాంకులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.కేరళ, తమిళనాడు, తెలంగాణ, సిక్కిం తదితర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ మెరుగైన ర్యాంకు సాధించిందని ఏపీ సీఎం తెలిపారు. రాష్ట్ర ఆదాయం స్థాయితో పోలిస్తే అంచనాలకు మించి 0.15 పాయింట్ల స్కోర్ సాధించిందని అన్నారు. ఆదాయానికి, అవకాశాల కల్పనకు మధ్య దేశంలోనే అత్యధిక సానుకూల వ్యత్యాసం ఏపీలో నమోదయిందని వివరించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, గృహ వసతి, వైద్యం, విద్య, ఉపాధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు.బ్యాంకింగ్, బీమా, పింఛన్లు, న్యాయ సేవల అందుబాటులోనూ ఏపీ ప్రభుత్వ పనితీరు భేషుగ్గా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి పాలన, అభివృద్ధి ఫలాలు మిగతా 2లో...

తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు చర్యలు

- బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు: చీఫ్ రేషనింగ్ ఆఫీసర్



హైదరాబాద్, నవంబర్11: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. బియ్యం ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కనిష్ఠంగా మిగతా 2లో...

కేసీఆర్ చేసిన అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించాం

- మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించారు.
- సొంత నియోజకవర్గం కొడంగల్‌లో మూడోరోజూ పర్యటన కొనసాగించారు.
- కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి హితువు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



పాలమూరు: పాలమూరు నుంచి ఎంపీగా గెలిచిన కేసీఆర్ జిల్లా రుణం తీర్చుకుంటారని ఆశించామని, పాలమూరు జిల్లా నుంచి పోటీ చేసి కేసీఆర్ సీఎంగా గెలవాలని ఆశించారన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మన గుండెల మీద తన్ని నట్టేట్లో ముంచి కృష్ణా నదిలో కలిపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలమూరు జిల్లా ప్రజల గుండెల మీద తన్ని గజ్వేల్‌కు వెళ్లారని, నాడు సాధించిన మక్తల్-నారాయణపేట ప్రాజెక్టును కేసీఆర్ పక్కన పెట్టారని విమర్శించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ వచ్చినా పాలమూరు వలసలు ఆగలేదని, కొడంగల్‌లో కల్తీ కల్లు తాగడం తప్పలేదని, కందులు పండించడం తప్ప మరో పంట వేయడం మనకు తెలియలేదని సీఎం పేర్కొన్నారు. 2023లో ముక్కోటి దేవతలు ఏకమై కొడంగల్ ప్రజల మొక్కులు తీర్చారని, దేశం గర్వించే విధంగా సీఎం హోదా కొడంగల్ శాసనసభకు దక్కిందని వ్యాఖ్యానించారు. మక్తల్-నారాయణపేట -కొడంగల్ పథకాన్ని అడ్డుకుంటామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన
- కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం
- కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ



కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, మిగతా 2లో...

హైదరాబాద్‌పై కాలుష్య పంజా.

ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!

- హైదరాబాద్‌ను వణికిస్తున్న వాయు కాలుష్యం
- ప్రమాదకరంగా 410కి చేరిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- ఐటీ కారిడార్‌లోని పలు ప్రాంతాల్లో అత్యధిక కాలుష్యం
- సాధారణం కంటే నాలుగు రెట్లు పెరిగిన పీఎం 2.5 స్థాయిలు
- వాహనాలు, నిర్మాణాలే ప్రధాన సమస్యగా గుర్తింపు



హైదరాబాద్: ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి చిరునామాగా ఉన్న హైదరాబాద్ నగరం ఇప్పుడు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నగరం మొత్తం మీద ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 410గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ స్థాయి కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తాజా గణాంకాల ప్రకారం.. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయిలు సురక్షిత పరిమితి అయిన 60 మైక్రోగ్రాములకు బదులుగా 278 మైక్రోగ్రాములుగా నమోదయ్యాయి. అదేవిధంగా పీఎం 10 పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా, ప్రస్తుతం 326 మైక్రోగ్రాములుగా ఉంది. ఇది సాధారణం కంటే మిగతా 2లో...

ఇక జిల్లాల్లోనే మెరుగైన వైద్యం

1,616 మంది స్పెషలిస్ట్‌ల నియామకం:



హైదరాబాద్, నవంబర్ 9: సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి జిల్లాలో డీసీహెచ్ఎస్ కార్యాలయాల ఏర్పాటుపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా.. సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థ బలోపేతానికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇక జిల్లాల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకాలతో పాటు అవసరమైన నర్సులు, టెక్నీషియన్ల నియామకాలు కూడా చేపట్టినట్లు తెలిపారు.30, 50, 100 పడకల ఆసుపత్రులకు వేర్వేరు వైద్య సేవల ప్రణాళికను రూపొందించాలని మంత్రి మిగతా 2లో...

పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్‌పై కేటీఆర్ ఫైర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం
- రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు వెల్లడి



హైదరాబాద్: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.వికారాబాద్ జిల్లా పరిగి సమీపం లోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు మిగతా 2లో...

సంపాదకీయం

రేవంత్ నాయకత్వంలో తెలంగాణ రైజింగ్

● యువతకు కొత్త అవకాశాలు.. రైతులు, కార్మికుల జీవితాల్లో మార్పే అసలైన అభివృద్ధి



హైదరాబాద్, నవంబర్ 9:ఓటములతో కుంగిపోకుండా పట్టుదలతో ముందుకు సాగితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం చాటిచెబుతోంది. కొడంగల్‌లో ఓటమి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం ఎన్నో రాజకీయ మలుపులకు సాక్ష్యంగా నిలిచింది. జెడ్పీటీసీ సభ్యుడిగా ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ పదవులను దాటి ముఖ్యమంత్రి పీఠం వరకు చేరింది. ప్రతి దశలోనూ ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగడం ఆయన రాజకీయ జీవితంలో ప్రత్యేకతగా నిలిచింది. 2018లో కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన రేవంత్‌రెడ్డి, 2019లో మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేసి ఓడిపోయినా, కొడంగల్‌లో గెలుపొందారు. ఈ పరిణామాలు రాజకీయాల్లో ఓటమి అంతిమం కాదని, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయాన్ని సాధించవచ్చని నిరూపించాయి. రైతు కుటుంబంలో జన్మించి, హైదరాబాద్‌లో ఫైన్ ఆర్ట్స్ విద్యను అభ్యసించిన రేవంత్‌రెడ్డి చిన్ననాటి నుంచే రాజకీయాల్లో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకున్నట్లు ఆయన సన్నిహితులు గుర్తుచేస్తుంటారు. **యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం**దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువతకు మరింత భాగస్వామ్యం కల్పించాలనే ఆలోచన ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ప్రస్తుతం 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించినప్పుడు, 21 ఏళ్లకే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఎందుకు కల్పించకూడదనే ప్రశ్న ముందుకు వస్తోంది. ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసే కనీస వయస్సును 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాలనే ప్రతిపాదనపై తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలనే ఆలోచన చర్చకు వచ్చింది. అయితే వయోపరిమితిని మార్చాలంటే రాజ్యాంగ, చట్టపరమైన సవరణలు అవసరం. ఈ అంశంలో యువత అభిప్రాయాలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం కల్పించడం కీలక పరిణామం. యువత కేవలం రాజకీయ సభల్లో నినాదాలు చేసే వారిగా కాకుండా విధాన నిర్ణయాల్లో భాగస్వాములుగా ఎదగాలి. విద్య, ఉపాధి, క్రీడలు, నాయకత్వ రంగాల్లో వారికి తగిన అవకాశాలు కల్పించినప్పుడే యువ భారతం లక్ష్యం సాకారమవుతుంది. **విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం**యంగ్ ఇండియా పాఠశాలలు, నైపుణ్య విశ్వవిద్యాలయం, క్రీడా విశ్వవిద్యాలయం వంటి కార్యక్రమాలు తెలంగాణ భవిష్యత్తుకు ఉపయోగపడేలా రూపుదిద్దుకోవాలి. విద్యార్థులకు నాణ్యమైన బోధన, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ విద్య, పోషకాహారం అందించడంతో పాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించాలి. కేవలం డిగ్రీలు పొందడం కాకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు సంపాదించినప్పుడే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు సరైన శిక్షణ, మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించాలి. **సాంకేతిక రంగంలో తెలంగాణకు కొత్త అవకాశాలు**కృత్రిమ మేధస్సు, జీవశాస్త్ర ఆధారిత పరిశ్రమలు, ఆధునిక సాంకేతిక రంగాలు, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు తెలంగాణకు కొత్త అవకాశాలను అందించగలవు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలి. హైదరాబాద్ అభివృద్ధితోపాటు కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ వంటి నగరాలను కూడా పారిశ్రామిక, విద్యా, ఉపాధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి అంటే కేవలం ఎత్తైన భవనాలు, విశాలమైన రహదారులు, భారీ ప్రాజెక్టులు మాత్రమే కాదు. సామాన్య ప్రజల ఆదాయం పెరగడం, రైతులకు గిట్టుబాటు ధర లభించడం, కార్మికులకు గౌరవప్రదమైన వేతనాలు అందడం, యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించడం కూడా అభివృద్ధిలో భాగమే. వ్యవసాయానికి నీటి వసతి, పంటల నిల్వ, మార్కెటింగ్, ప్రాసెసింగ్ సదుపాయాలను మెరుగుపరచాలి. **సంక్షేమ పథకాల అమలే అసలైన పరీక్ష**రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందాలి. పథకాలను ప్రకటించడం ఎంత ముఖ్యమో, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయడం అంతకంటే ముఖ్యం. నాణ్యమైన ప్రభుత్వ పాఠశాలలు, మెరుగైన వైద్య సేవలు, స్థిరమైన ఉపాధి, ఆదాయం పెంచే వ్యవసాయ విధానాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వం ప్రకటించే ప్రతి కార్యక్రమానికి స్పష్టమైన కాలపరిమితి ఉండాలి. అమలులో జాప్యం జరిగితే బాధ్యత వహించే వ్యవస్థ ఉండాలి. ప్రజలకు కనిపించే ఫలితాలే ప్రభుత్వ పనితీరుకు నిజమైన కొలమానం. ప్రచారానికి, ఆచరణకు మధ్య అంతరం లేకుండా పాలన సాగినప్పుడే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. **2047 తెలంగాణ లక్ష్యం**తెలంగాణను 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యం రైతులు, కార్మికులు, యువత, పారిశ్రామికవేత్తలు అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది. సాంకేతిక అభివృద్ధితోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రగతికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. హైదరాబాద్ ఒక్కటే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. రైతుకు భరోసా, కార్మికుడికి గౌరవం, యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలని ఆశిద్దాం. యువతకు కొత్త అవకాశాలు కల్పించడం, రైతుల ఆదాయం పెంచడం, కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకురావడం, సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి నిజమైన అర్థం చేకూరుతుంది. నాయకుడి విజయం కేవలం రాజకీయ పదవులతో కొలవబడదు. ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పుతోనే ఆయన నాయకత్వానికి సార్థకత లభిస్తుంది.

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ జీసీసీ

దులూత్ కేంద్రంగా పనిచేస్తున్న స్వాష్‌బీఐ.. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో సుమారు 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో తన జీసీసీని ఏర్పాటు చేసింది. సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. రాబోయే ఐదు నుంచి ఏడేళ్లలో హైదరాబాద్‌లో 100 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విస్తరణ ద్వారా 275 మంది నిపుణులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా డేటా ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌తో పాటు స్వాష్ ఏఐ సామర్థ్యాలను కూడా సంస్థ అభివృద్ధి చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా 39 దేశాల్లో 500కు పైగా ఎంటర్‌ప్రైజ్ సంస్థలకు స్వాష్‌బీఐ సేవలందిస్తోంది. కొత్త జీసీసీ ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత పరిష్కారాలు, బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ప్రస్తుతం 515కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు పనిచేస్తున్నాయని వెల్లడించారు. వీటిలో మూడు లక్షల మందికి పైగా నిపుణులు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. గత ఏడాది దేశంలోనే అత్యధికంగా 70కు పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించాయని తెలిపారు. వచ్చే ఏడాదిలో మరో 100 జీసీసీలను నగరానికి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జీసీసీలను సంప్రదాయ సేవలందించే కేంద్రాలుగా కాకుండా.. ప్రపంచ స్థాయి ఉత్పత్తుల రూపకల్పన, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలకు వేదికలుగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ వంటి కీలక రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, స్వాష్‌బీఐ సీఈఓ నవీన్ మిగ్లానీ, సంస్థ ప్రెసిడెంట్, సీటీఓ కిరణ్ రెడ్డి పాశం తదితరులు పాల్గొన్నారు.

భారీ లావాదేవీలపై

థర్డ్ పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలకు కూడా పటిష్ఠమైన భద్రత కల్పించుకోవాలి. పాత సాఫ్ట్‌వేర్లు, భద్రతా లోపాలు, కస్టమర్ పోర్టళ్లను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఏఐ ఏజెంట్ల సాయంతో నెట్‌వర్క్ లోపాలను గుర్తించి మ్యూల్ ఖాతాల్లోకి కోట్ల రూపాయలను హ్యాకర్లు మళ్లిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా.. వినియోగంలో లేని పాత ఏపీఐలను తొలగించి, సాఫ్ట్‌వేర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఉత్తమం. భారీ లావాదేవీలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలి. కేవైసీ తనిఖీలను తప్పనిసరిగా ఉన్నతాధికారుల అనుమతితోనే చేయాలి' అని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

'దేశద్రోహి' ఆరోపణలపై

గాంధీ సవాల్ విసిరారు. ఈ విషయంపై ఏ సమయంలోనైనా, ఏ వేదికపైనైనా మోదీతో చర్చకు తాను చర్చకు సిద్ధమేనని అన్నారు. తనతో చర్చ తర్వాత మోదీ ఒక్క జవాన్ ముందు కూడా నిలబడలేరని ఆరోపించారు. దీపావళి సందర్భంగా చేసిన ప్రసంగంలో ప్రధాని మోదీ చెప్పిన అబద్ధాలను జవాన్లు నమ్మలేదని పేర్కొన్నారు.
అంతకుముందు మోదీ ఏమన్నారంటే?
దేశంలో నక్సలిజం ముప్పు ఇంకా తొలగిపోలేదని, 'దిమాగీ నక్సల్స్' పలు సంస్థలు, రాజకీయ పార్టీలలోకి చొరబడి రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బస్తర్‌లో భద్రతా సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు చేసుకున్న ప్రధాని మోదీ జవాన్లనుద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలో విపక్షాలపై మండిపడ్డారు. అడవుల నుంచి సాయుధ నక్సలైట్లను ఏరివేసినప్పటికీ, దిమాగీ నక్సల్స్ దేశానికి సవాల్‌గా నిలుస్తూనే ఉన్నారని అన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే భద్రతా సిబ్బందికి గత ప్రభుత్వాలు స్వేచ్ఛను పరిమితం చేశాయని విమర్శించారు. తమ ప్రభుత్వం జవాన్లు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని కల్పించిందని పేర్కొన్నారు.
"దేశంలో నక్సలైట్లు అంతమయ్యారు. కానీ నక్సల్స్ ముప్పు ఇంకా పూర్తిగా తొలగిపోలేదు. అడవుల్లో సాయుధ నక్సలైట్లు తుడిచిపెట్టుకుపోయినప్పటికీ, దిమాగీ నక్సల్స్ అనేక సంస్థలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. నేటికీ వారు దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఈ దిమాగీ నక్సల్స్ అనేక రాజకీయ పార్టీల్లోకి, వివిధ సంస్థల్లోకి చొరబడ్డారు. మనం వారిని గుర్తించి ఓడించి, దేశ భద్రతను కాపాడుకోవాలి. గత ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో నక్సల్స్‌తో పోరాడుతున్న భద్రతా సిబ్బంది చేతులను కట్టేశాయి. నక్సలైట్లు దాడులకు పాల్పడినప్పుడు వారికి ధీటుగా సమాధానమిచ్చే స్వేచ్ఛ భద్రతా దళాలకు ఉండేది కాదు. మేము భద్రతా దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం" అని మోదీ వ్యాఖ్యానించారు.
గతంలోనూ మోదీకి రాహుల్ సవాల్
గతంలోనూ మోదీ చేసిన ఇలాంటి ఆరోపణలపై రాహుల్ గాంధీ స్పందించారు. విదేశీ సాయంతోనే మోదీ ప్రధాని అయ్యారని ఆరోపించారు. ఇప్పటికీ విదేశీ సాయంతోనే ఆ పదవిలో కొనసాగుతున్నారని ధ్వజమెత్తారు. అలాగే భారత ఆర్థిక వ్యవస్థను కూడా విదేశీ శక్తులే నియంత్రిస్తున్నాయని విమర్శించారు. విదేశీ సోషల్ మీడియా కూడా మోదీకి పూర్తిగా మద్దతు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ప్రధానితో తాను బహిరంగ చర్చకు కూడా సిద్ధమేనని సవాల్ విసిరారు. దేశ ప్రజలకు మోదీ అబద్ధాలు చెప్పడం ఆపాలని దుయ్యబట్టారు. మోదీకి ధైర్యం ఉంటే ఏ వేదికపై అయినా, ఏ సమయంలో అయినా తనతో చర్చకు రావాలని అన్నారు. తనతో చర్చకు మోదీ భయపడుతున్నారని, అంతటి సాహసం ఆయన చేయరని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

పెద్ద రాష్ట్రాల్లో యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో

అందుతున్నాయని వివరించారు. యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో ఏపీ అగ్రస్థానానికి కృషి చేసిన వారందరికీ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన సీఎన్ఈఎస్ (జచీజూ) రూపొందించిన యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ నివేదిక ఈ విషయాలు వెల్లడించింది. 23 విభాగాల్లోని 60 సూచికల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ నివేదికలో సామాజిక, ఆర్థిక భద్రతలో దేశంలోనే ఏపీ ముందంజలో ఉందని స్పష్టం చేసింది. దేశంలోని 28 రాష్ట్రాల్లో 0.66 స్కోరుతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. ఇక 0.68 స్కోరుతో గోవా అగ్రస్థానాన్ని ఆక్రమించింది. దేశంలోని పెద్ద రాష్ట్రాల్లోనే ఏపీ అత్యధిక ర్యాంకు సాధించింది. తలసరి ఆదాయంలో 13వ స్థానం.. అవకాశాల కల్పనలో 2వ స్థానంలో ఏపీ నిలిచింది. ఆదాయానికి మించి ప్రజలకు సేవలు, సౌకర్యాలు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతను చాటుకుందని సదరు నివేదికలో స్పష్టం చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు.

పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్‌పై కేటీఆర్ ఫైర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై

పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగానే నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "పరామర్శించేందుకు వెళుతున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. మరోవైపు, పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా ఖండించారు. ప్రతిపక్ష నేతలను అకారణంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పార్టీ నేతలు స్పష్టం చేశారు. హైదరాబాద్, నవంబర్ 9: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కోస్గిలో మృతి చెందిన పార్టీ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్తున్న నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నాయకుడిని అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏంటని నిలదీశారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కుతోందని మండిపడ్డారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే పాలనగా మార్చుకుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదన్నారు. ప్రజల పక్షాన, కార్యకర్తల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పట్నం నరేందర్ రెడ్డిని వెంటనే, ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌పై కాలుష్య పంజా.

దాదాపు మూడు నుంచి నాలుగు రెట్లు అధికం. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం పడుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఉన్నప్పటికీ, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిఫెన్స్ కాలనీలో ాూ× ఏకంగా 685గా రికార్డయింది. శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ఈ ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతుండటం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో గాలి నాణ్యత ఇంతలా క్షీణించడానికి ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీ, అదుపులేని నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ముధూళి, పారిశ్రామిక ఉద్గారాలేనని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో నిరంతరాయంగా సాగే నిర్మాణాలు, వాహనాల రాకపోకలు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను నీటితో శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటివి వెంటనే ప్రారంభించాలని సూచిస్తున్నారు. లేకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ లాగా గ్యాస్ ఛాంబర్‌గా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇక జిల్లాల్లోనే మెరుగైన వైద్యం

సూచించారు. ప్రతి ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఐపీహెచ్ఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల పనితీరు, వైద్య సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. చిన్న చిన్న వైద్య సమస్యలకూ హైదరాబాద్‌కు వెళ్లే పరిస్థితి తగ్గించడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

కేసీఆర్ చేసిన అప్పులకు మూడేళ్లలో

మా ప్రాజెక్టు పనులు చేపడుతుంటే మీకు ఎందుకు కడుపు మంట అని నిలదీశారు. సీఎంగా ప్రమాణం చేశాక ఒక్క రోజైనా సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని స్పష్టం చేశారు."మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చారు. పదేళ్లలో కేసీఆర్ చేతికి పన్నుల రూపంలో రూ.20 లక్షల కోట్లు ఇచ్చారు. 2024 జనవరి 1 నుంచి ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలకు సంబంధించి పదో తేదీ లోపు నిధులు విడుదల చేస్తున్నాం. ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రతినెలా 20లోపు బిల్లులు చెల్లిస్తున్నాం. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులకు రూ.80 వేల కోట్లు కడుతూ వస్తున్నాం. నేను తిన్నా, తినకపోయినా మీరు ఉపవాసం పడుకున్నా అప్పులు కడుతున్నాం. కేసీఆర్ చేసిన అప్పులకు మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు చెల్లించాం" – రేవంత్ రెడ్డి, సీఎంకేటీఆర్‌కు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టిందని, బుద్ధి ఇవ్వడానికి ఎన్నేళ్లు పడుతుందో అని, గడ్డం పెంచినా, పది జన్మలు ఎత్తినా, ఎన్నటికీ రేవంత్‌రెడ్డి కాలేరని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి కావాలంటే గుండె ధైర్యం, నమ్మినవారికి ప్రాణమిచ్చే త్యాగం ఉండాలన్నారు.
సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మూడోరోజూ పర్యటన కొనసాగించారు. ముందుగా కొడంగల్‌లోని నివాసం నుంచి ముఖ్యమంత్రి దుద్యాల మండలం పోలేపల్లికి చేరుకున్నారు. అక్కడ పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాదయాత్రగా లగచర్ల బహిరంగసభా స్థలికి చేరుకున్నారు. సభావేదికగా రూ.9 వేల 50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎకో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, నాచారం గ్రామం నుంచి కొత్వాల్‌గూడ రేడియల్ రోడ్–2 సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

తెలంగాణలో బియ్యం ధరల

కిలో బియ్యం ధర రూ.66గా.. గరిష్ఠంగా రూ.79గా నిర్ణయించింది. హెచ్‌ఎంటీ, జేఎస్ఆర్ బియ్యం గరిష్ఠ ధర రూ.79గా నిర్ణయించినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచితే చర్యలు తీసుకుంటామని బియ్యం వ్యాపారులు, రైస్ మిల్లు యజమానులను హెచ్చరించింది. ద్రూ ఖచీవీ ధర రూ.66, తెలంగాణ సోనా రూ.74, ఎమీ రకం రూ.79గా నిర్ణయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో బియ్యం కొరతపై వస్తున్న వార్తలు అవాస్తవమని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బియ్యం బస్తాపై ఎమ్మార్పీ దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కృత్రిమ కొరత సృష్టించే దళారులపై నిఘా ఉంచామని అన్నారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుంటామని హెచ్చరించారు. పదేపదే అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. రిటైలర్లకు నేరుగా రైస్ మిల్లర్ల నుంచి బియ్యం సరఫరా చేస్తామని ప్రకటించారు. 25 కిలోల బస్తాపై 26 కిలోల స్టిక్కర్ వేస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. నకిలీ ఎమ్మార్పీ (స్టిక్కర్లతో అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కేసులు పెడతామని తెలిపారు. బియ్యం కిలో గరిష్ట ధర రూ.66, తెలంగాణ సోనా కిలో గరిష్ట ధర రూ.74 బియ్యం కిలో గరిష్ఠ ధర రూ.79గా నిర్ణయించినట్లు వివరిం చారు. ధరల నియంత్రణకు పౌరసరఫరాల శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. వినియోగదారులు మోసపోకుండా ప్రభుత్వ చర్యలు చేపట్టిందని తెలిపారు.

ప్రజల వినతులపై పరిష్కార చర్యలు చేపట్టాలి

■ జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 09కలెక్టరేట్ : సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు తెలిపిన సమస్యలను విని, వారి దరఖాస్తులను పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను సంబంధిత శాఖలవారీగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ అవసరమైన వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు.ప్రజావాణిలో మొత్తం 19 అర్జీలు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 10, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగానికి సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 4 అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పంచలింగాల్ గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పుట్టినరోజు సంబరాలు






వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 9 (ప్రజాబలం)వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది అని పంచలింగాల్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు యువకులు తెలిపారు తెలంగాణ ముద్దుబిడ్డ మన వికారాబాద్ జిల్లా నుండి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం చాలా సంతోషంగా ఉందని మన వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు తెలంగాణ శాసనసభ ప్రతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉండడం మన జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నాం అని పంచలింగాల్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు తెలంగాణ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఇలా ఒక్కొక్కటి అన్ని కార్యక్రమాలు సజావుగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పంచలింగాల్ పెద్దలు యువకులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు

వర్షపు నీటి కాలువ పేరుతో పాందేన్‌వాగు నాలాలోకి మురుగునీటి పారుదల





గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 9 నవంబర్ 2026: మణికొండ జాగీర్ పరిధిలోని పాందేన్‌వాగు నాలాలోకి వర్షపు నీటి కాలువ పేరున, మురుగు నీటి పారుదలను కలుపడం చట్టరీత్యా తప్పిదమనీ ప్రజావాణిలో పందేన్‌వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ (సిఎమ్‌సి) కమిషనర్ కు వ్రాతపూర్వక పిర్యాదు అందజేయడం జరిగింది. వాస్తవానికి యాంబియన్స్ కోర్ట్ యార్డ్ నుండి పందేన్‌వాగు నాలా వరకు ప్రతిపాదిత పైప్‌లైన్ వర్షపు నీటికాలువ అనే నెపంతో వెదల్పాటి పైప్‌లైన్ వేయాలన్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎమ్‌సి) ప్రతిపాదన, దాని అసలు ఉద్దేశ్యం మరియు పర్యావరణ పరిణామాలపై తీవ్రమైన ఆందోళనలను రేకెత్తిస్తోంది. గతంలో గోల్డెన్ టెంపుల్, లక్ష్మీ నగర్ కాలనీ, అంజలి గార్డెన్స్ మరియు అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని రోడ్ నెం. 30 వద్ద ఇదే మాదిరి వర్షపునీటి కాలువ ముసుగులో భూగర్భ మురుగు నీటి కాలువ పారుదలకు సంబంధిత అధికారులు పత్తాసు పలుకడం జగమెరిగిన సత్యం కాగా, ఫిర్యాదులను పరిష్కరించి జవాబుదారీ తనం ఉండేలా చూడటానికి బదులుగా, ఇంజనీరింగ్ విభాగం తక్షణ సాంకేతిక పరిశీలన అవసరమైన మరో వివాదాస్పద ప్రాజెక్టుతో ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది. తద్వారా ప్రతిపాదిత పైప్‌లైన్ పని యొక్క ఉద్దేశ్యం, డిజైన్ మరియు సాంకేతిక ఆమోదాలు స్వతంత్రంగా ధృవీకరించబడే వరకు నిలిపివేయాలని, ఈ లోగా పంచవటి కాలనీ నుండి శ్రీరామ్ నగర్ కాలనీ వరకు బాక్స్ డ్రెయిన్ పనులు కొనసాగించ వలెనని స్థానికులు కోరుతున్నారు.

ప్రజల వినతులపై పరిష్కార చర్యలు చేపట్టాలి





■ జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 09కలెక్టరేట్ : సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు తెలిపిన సమస్యలను విని, వారి దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లా డుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను సంబంధిత శాఖలవారీగా పరిశీలించి, క్షేత్ర స్థాయిలో విచారణ అవసరమైన వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు.ప్రజావాణిలో మొత్తం 19 అర్జీలు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 10, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగానికి సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 4 అర్జీలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరో యువకుడి పరిస్థితి విషమంలి

■ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు





జహీరాబాద్ నవంబర్ 9 ప్రజాబలం ప్రతినిధి: న్యాల్కల్ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామ శివారులో అల్లాదుర్గం--మెటల్‌కుంట రహదారిపై సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. న్యాల్‌కల్ గ్రామానికి చెందిన బొల్లి సంగన్న కుమారుడు బొల్లి శ్రీకాంత్ (18), మరో యువకుడు సాయి (19) ప్రయాణిస్తున్న వాహనం మంచు కారణంగా రహదారిపై నిలిపి ఉంచిన లారీని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో శ్రీకాంత్ మృతి చెందగా, సాయికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన సాయిని చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి చేరుకుని శ్రీకాంత్ మృతదేహాన్ని సందర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయాలపాలైన మరో యువకుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులకు సూచించారు. యువకుడి మృతితో న్యాల్‌కల్ గ్రామంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.


నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు





మెదక్ జిల్లా కొల్చారం మండలం (ప్రజాబలం): ప్రతినిధి.నర్సాపూర్ నియోజకవర్గంలో శ్రీ సాయి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిన్ రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ చేతుల మీదుగా నర్సాపూర్ నియోజక వర్గానికి చెందిన కొల్చారం మండలానికి మంజూరైన 104 ఇందిరమ్మ ఇండ్లు, 61 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను కొల్చారం మండలానికి చెందిన సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతులమీదుగా లబ్ధిదారులకు అంది ంచడం జరిగింది. ప్రత్యేకంగా కొల్చారం మండలానికి చెందిన లబ్ధిదారులు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆపుల రాజిరెడ్డికి కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్చారం డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో రఫీ కున్సిసా బేగం, హౌసింగ్ ఏఈ సుష్మ. మరియు జిపిఓలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు చట్టబద్ధమైన పరిహారం మంజూరు చేయాలి





గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 9 నవంబర్ 2026: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆంతరంగిక నార్సింగి సర్కిల్ - 45 పరిధిలోని వార్డు 128 నెక్నాంపూర్ ఫ్రెండ్స్ కాలనీలోని మెడ్‌ప్లస్ సమీపంలో ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుడు ప్రవీణ్, మణికొండ బస్‌స్టాప్ వద్ద విద్యుత్ నిర్వహణ కార్మికుడు రాజు విధి నిర్వహణలో తగిన వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి.పి.ఈ) లేకుండా పనిచేసిన దరిమిలా విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడటం అత్యంత ఆందోళనకరం. బాధితులిద్దరికీ తక్షణ వైద్య సహాయం అందించి, వర్తించే బీమా ప్రయోజనాలు మరియు చట్టబద్ధమైన పరిహారం మంజూరు చేయాలని, మున్సిపల్ కాంట్రాక్టు నిబంధనల ప్రకారం సంబంధిత మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, మెడికల్ హెల్త్ ఆఫీసర్, విద్యుత్ భద్రతా అధికారులతో తక్షణ సంయుక్త విచారణ జరిపించి భద్రతా లోపాలు, పర్యవేక్షణ వైఫల్యాలకు కారణ బూతులైన వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

గోవర్ధనపూజ అన్నప్రసాదం






గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 9 నవంబర్ 2026:ఆశ్వయుజ అమావాస్య దీపావళి పండుగతో కూడిన కార్తీక శుద్ధ పాడ్యమి సోమవారం రోజే రావడంవల్ల గోవర్ధనపూజ అన్నకూట మహోత్సవం జరుపుకోవడం ఎంతో ప్రాముఖ్యతతో కూడిన విశిష్టత. ద్వాపర యుగంలో ఇంద్రుడి గర్వాన్ని అణచడానికి శ్రీకృష్ణుడు గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి, ఏడు రోజుల పాటు కుండపోత వర్షం నుండి గోవులను, బ్రజ వాసులను రక్షించాడు. ఇంద్రుడు తన తప్పు తెలుసుకుని కృష్ణుడిని శరణు వేడగా, ఆ విజయానికి కృతజ్ఞతగా బ్రజ వాసులు శ్రీకృష్ణుడికి రకరకాల పిండివంటలు, అన్నంతో పెద్ద కొండలా నైవేద్యం సమర్పించడం, ఇట్టి వేడుకనే అన్నకూటం (అన్నపు కొండ) అంటారు. ఇట్టి సందర్భంగా బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద దారిద్ర్య నాశ లక్ష్మీప్రద అన్న ప్రసాదాన్ని మండువా ఫౌండేషన్ కుటుంబ సభ్యుల ద్వారా జరుప బడినది.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 9 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా: ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా చౌటకూరు, మండలం వెంకట కిష్టాపూర్, గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న, మినుపూరి బుజ్జమ్మ, సంజీవులు ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలలో పాల్గొనటం జరిగింది ఇందులో భాగంగా చౌటాకూర్, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడపట్ల గణేష్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందోల్ శేఖర్, వార్డ్ సభ్యులు పల్లె భాస్కర్, చాకలి వెంకటేశం,మాజీ సర్పంచ్ స్వరూప శ్రీనివాస్,సార. ప్రకాష్, చిద్రుప్ప పాండు, తలారి శ్రీనివాస్, ఈర్ల శ్రీనివాస్, అశోక్, హరి జన్ కృష్ణ,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు....

తుమ్మలపల్లి నుండి చలో కొడంగల్ ముఖ్యమంత్రి మీటింగ్ యువ నాయకుడు పాండు యువ సేన



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 9 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామం నుండి సీఎం సమావేశానికి పెద్ద ఎత్తున మహిళ సోదరులు అమ్మలు అక్కలు అన్నలు తమ్ముళ్లు యువకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సమావేశానికి వెళ్లడం జరుగుతుందని యువ నాయకుడు మన్నె పాండు తెలిపారు సీఎం సమావేశానికి ప్రత్యేకమైన బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు సమావేశానికి పెద్ద ఎత్తున మా యొక్క గ్రామం నుంచి వెళ్లడం జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా డ్వాక్రా గ్రూపు మహిళలు అక్క చెల్లెలు పెద్ద ఎత్తున సమావేశానికి వెళ్లడం జరుగుతుందని తెలిపారు మాతోపాటు మాకు సహకరించిన సిసి నాగయ్య మరియు గ్రామ పెద్దలు అందరం కలిసి సమావేశానికి వెళ్లడం జరిగిందని తెలిపారు

సత్తుపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రకటన

- చైర్మన్‌గా చల్లగుళ్ల నరసింహారావు, వైస్ చైర్మన్‌గా వంట్ల కృష్ణార్జునరావు.
- 18 మందితో కమిటీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 9: సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మొత్తం 18 మందితో కూడిన కమిటీ వివరాలను వెల్లడించారు.
నూతన చైర్మన్‌గా చల్లగుళ్ల నరసింహారావు, వైస్ చైర్మన్‌గా వంట్ల కృష్ణార్జునరావును నియమించారు. వీరితో పాటు 16 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 2026 నవంబర్ 4 నుంచి రెండేళ్లపాటు కొనసాగనుంది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపుగా పదవులు కేటాయించినట్లు తెలిపారు. కమిటీలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంతో పాటు సత్తుపల్లి నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో, సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
నూతన పాలకవర్గ సభ్యులు: చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు, వైస్ చైర్మన్ వంట్ల కృష్ణార్జునరావు, డైరెక్టర్లుగా మండపాటి రాజేందర్ ప్రసాద్ రెడ్డి, పొన్నగంటి జోగారావు, దాసరి వెంకటేశ్వరరెడ్డి, మోండ్రు సుందరరావు, కొప్పుల శ్రీను, కోర్సా సత్యవతి, ముచ్చనపల్లి నరసింహారావు, ఒగ్గు కరుణాకర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, చిల్లపల్లి లక్ష్మీ శ్రావణి, గుండు ప్రసాద్, నడిపల్లి శ్రీనివాసరావుతో పాటు సత్తుపల్లి పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సభ్యులుగా వ్యవహరించనున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు, నూతన పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

సండ్ర వ్యాఖ్యలకు మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఘాటు కౌంటర్..

- హెలికాప్టర్ ప్రయాణంపై వివరణ.. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దని హితవు
- 15 ఏళ్లు అధికారంలో ఉన్నా సత్తుపల్లి అభివృద్ధి శూన్యమని విమర్శ



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 9: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హెలికాప్టర్ ప్రయాణంపై చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. సత్తుపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రకటన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన హెలికాప్టర్ ప్రయాణంపై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇచ్చారు.మంత్రి కోసం వస్తున్న హెలికాప్టర్‌లో తాను ప్రయాణించానని, అధికారికంగా ఎలాంటి హెలికాప్టర్‌ను ప్రత్యేకంగా వినియోగించలేదని స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ కేసుల్లో మూలాలున్న వ్యక్తుల కార్లలో తాను ప్రయాణించలేదని పేర్కొంటూ, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని సండ్రకు హితవు పలికారు.15 సంవత్సరాలపాటు సత్తుపల్లి ప్రజలు సండ్ర వెంకట వీరయ్యకు అధికారం ఇచ్చినా నియోజకవర్గంలో చెప్పుకోదగిన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఆయన ఎప్పుడు సత్తుపల్లికి వస్తారా అని ఎదురుచూసే పరిస్థితి ఉండేదని అన్నారు. ఇన్నేళ్లు ప్రజాప్రతినిధిగా ఉన్నప్పటికీ సత్తుపల్లిని సొంత ఊరిలా భావించలేదని, ఇక్కడ సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేదని ఎద్దేవా చేశారు. ఇల్లు నిర్మించుకోవాలనే ఆలోచన ఉంటే చెబితే ముఖ్యమంత్రితో మాట్లాడి 100 గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూస్తామని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.ఇటీవల ప్రకృతి విపత్తు కారణంగా సత్తుపల్లి ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, అలాంటి సమయంలో బాధితులకు అండగా నిలవాల్సింది పోయి హెలికాప్టర్‌లో వచ్చాడు, కారులో ప్రయాణించాడు అంటూ విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రెస్‌మీట్లు పెట్టడానికి సమయం ఉన్నప్పటికీ, విపత్తు సమయంలో సహాయక చర్యలకు తన అనుచరులను, పార్టీ కార్యకర్తలను ఎందుకు సమీకరించలేదని ప్రశ్నించారు.ఇకనైనా చౌకబారు రాజకీయ విమర్శలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని మట్టా దయానంద్ విజయ్ కుమార్ సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు.. లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..

- కొత్తూరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో ఆత్మీయంగా దీపావళి సంబరాలు





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 9: ప్రజల సంతోషాల్లో భాగస్వామిగా నిలుస్తూ, వారి పండుగ వేడుకల్లోనూ పాలుపంచుకున్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మధ్య దీపావళి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇనంపూడి వాసంతరావు, నాగమణి దంపతుల ఇంటికి వెళ్లి వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వీట్లు పంచుకుంటూ దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేతో కలిసి తమ సొంతింటిలో దీపావళి జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యల పరిష్కారానికే కాకుండా, వారి కుటుంబాల్లోని సంతోషాల్లోనూ భాగస్వామిగా నిలవడం ద్వారా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తన ఆత్మీయతను చాటుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లలో వెలిగిన దీపాల మధ్య ప్రజలతో కలిసి పండుగ జరుపుకోవడం గ్రామస్తులను ఆకట్టుకుంది.

మహిళా ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- విద్వేషాలు రెచ్చగొట్టేలా వాట్సాప్ సందేశాలు పంపేవారిపై ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆగ్రహం
- ఎవరి హద్దుల్లో వారు ఉంటే మంచిది.. చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక
- పదవులు ఉన్నా.. లేకపోయినా ప్రజల మధ్యే ఉంటాం.. 30 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్నాం
- విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే.





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 9: మహిళా ప్రజాప్రతినిధులను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాట్సాప్ సందేశాలు పంపేవారు ఎవరి హద్దుల్లో వారు ఉంటే మంచిదని హెచ్చరించారు.సత్తుపల్లిలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే విమర్శలు హుందాగా, నిర్మాణాత్మకంగా ఉండాలని సూచించారు. రాజకీయ విమర్శల పేరుతో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించేది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గత 30 సంవత్సరాలుగా ప్రజాసేవలో కొనసాగుతున్నామని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇన్నేళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నప్పుడు మాట్లాడని కొందరు ఇప్పుడు ఎందుకు విమర్శలకు దిగుతున్నారని ప్రశ్నించారు. పదవులు ఉన్నప్పుడే ప్రజల్లో ఉండటం తమ నైజం కాదని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ సేవ చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.రాజకీయాల్లో విమర్శలు సహజమని, వాటిని స్వాగతిస్తామని పేర్కొన్న ఆమె.. మహిళా ప్రజాప్రతినిధుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం, అసత్య ఆరోపణలు చేయడం మాత్రం సహించబోమని తేల్చిచెప్పారు. వ్యక్తిగత విమర్శలకు భయపడి ప్రజాసేవ నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల ఆశీర్వాదం, నమ్మకమే తమ బలమని, ఎన్ని విమర్శలు ఎదురైనా ప్రజాసేవలో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు.

వచ్చేశాడ్రోయ్.. 3వ వన్డేలోకి ఛోటా ప్యాకెట్ ఎంట్రీ.. ఎవరు తప్పుకున్నారంటే?



న్యూజిలాండ్‌తో జరిగిన వెల్లింగ్టన్ వన్డేలో భారత జట్టు అనూహ్యమైన పరిస్థితులను ఎదుర్కొంది. కేవలం 135 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో కూడా టీమిండియా తీవ్రంగా తడబడింది. పేసర్‌లకు విపరీతమైన బౌన్స్ లభించిన ఆ పిచ్‌పై బ్యాటింగ్ చేయడం సవాలుగా మారింది. ఈ క్రమంలో, అక్షర్ పటేల్‌ను ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. అక్షర్ పటేల్ 17 బంతులు ఎదుర్కొని అసౌకర్యంగా కనిపించి, పేసర్ మాథ్యూ ఫిషర్ బౌలింగ్‌లో అనవసరపు రాంప్ షాట్ ఆడి డీప్ థర్డ్ మ్యాన్ వద్ద క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. చివరికి, భారత్ ఏడు వికెట్లు కోల్పోయి 113 పరుగుల వద్ద ఉన్నప్పుడు వర్షం కారణంగా ఆట నిలిచిపోయింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం టీమిండియా నాలుగు పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది.

ఈ మ్యాచ్ అనంతరం జట్టు కూర్పు, బ్యాటింగ్ ఆర్డర్‌పై మాజీ క్రికెటర్ల మధ్య ఆసక్తికరమైన చర్చ జరిగింది. క్రిక్‌బజ్ షోలో మాట్లాడిన అంబటి రాయుడు, అక్షర్ పటేల్ బ్యాటింగ్ స్థానంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులలో అక్షర్ పటేల్ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా లేడని తాను భావిస్తున్నానని రాయుడు అన్నారు. అతను ఆరో లేదా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తే జట్టుకు మరింత ఉపయోగకరంగా ఉంటాడని ఆయన అభిప్రాయపడ్డారు. నెంబర్ ఫైవ్ స్థానంలో పేస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న పూర్తి స్థాయి బ్యాటర్ అవసరమని రాయుడు నొక్కిచెప్పారు. ప్రస్తుత వన్డే సిరీస్‌లో నమన్ ధీర్ ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయడం లేదు కాబట్టి, అతని స్థానంలో ఇషాన్ తీసుకోవాలని రాయుడు సూచించారు.

అయితే, అంబటి రాయుడు చేసిన ఈ ప్రతిపాదనను మురళీ కార్తీక్ తీవ్రంగా వ్యతిరేకించారు. నమన్ ధీర్ బ్యాటింగ్ టైమింగ్ ఎంతో అద్భుతంగా ఉంటుందని కార్తీక్ ప్రశంసించారు. మరోవైపు, ఇషాన్ కిషన్ సహజ స్థానం నెంబర్ త్రీ అని మురళీ కార్తీక్ గుర్తు చేశారు. ప్రస్తుతం భారత జట్టులో నెంబర్ త్రీలో విరాట్ కోహ్లీ, నెంబర్ ఫోర్‌లో వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, నెంబర్ ఫైవ్‌లో కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇషాన్ కిషన్‌ను నెంబర్ సిక్స్‌లో ఆడించడం పూర్తిగా సమయం వృథా అని కార్తీక్ కుండబద్దలు కొట్టారు. ఇషాన్ కిషన్ ఓపెనర్‌గానైనా ఆడాలి లేదా నెంబర్ త్రీలోనైనా ఆడించాలి తప్ప, లోయర్ ఆర్డర్‌లో ఆడే బ్యాటర్ అయితే కాదని కార్తీక్ తన అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేశారు.

మూడో వన్డేకు సంబంధించి, నమన్ ధీర్‌నే కొనసాగించాలని మురళీ కార్తీక్ సూచించారు. ఒకవేళ టీమిండియా ఈ సిరీస్‌ను గెలిస్తేనే, ఎంపిక ం తన జాబితాలో ప్రత్యేకమైన నిర్ణయమని చెప్పాడు.

బవుమాపై అశ్విన్ ప్రత్యేక ప్రశంసలు

టెంబా బవుమా ఎంపిక గురించి అశ్విన్ మాట్లాడుతూ.. టెస్టుల్లో అతడు అద్భుతంగా ఆడుతున్నాడని, కెప్టెన్‌గా కూడా మంచి ఫలితాలు సాధిస్తున్నాడని పేర్కొన్నాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సౌతాఫ్రికా గెలుచుకోవడంలో అతడి కెప్టెన్సీ కీలకమని ప్రశంసించాడు. ఇటీవల వన్డేల్లోనూ సెంచరీ సాధించాడని గుర్తుచేశాడు. 2027 వన్డే ప్రపంచకప్‌లో బవుమా నాయకత్వంలో దక్షిణాఫ్రికా ఎలా ఆడుతుందో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు. దీంతో అశ్విన్ జాబితాలో బవుమాకు ఎందుకు చోటిచ్చాడో స్పష్టమైంది

ఇలాంటి బాస్ ఉంటే పండగే పండగ..! ధంతేరస్ రోజున ఉద్యోగులకు లక్షల రూపాయల కానుక!



సూరత్: దీపావళి పండుగ వేళ గుజరాత్‌లో ఓ వ్యాపారవేత్త తన ఉద్యోగులకు ఇచ్చిన బహుమతి ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పండుగను ఉద్యోగులు కూడా ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఏకంగా ఒక్కొక్కరికి రూ.88 వేల చొప్పున నగదును బోనస్‌గా అందజేశారు. ఈ ఉదారతతో ఉద్యోగులు ఆనందంలో మునిగిపోయారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన వస్త్ర వ్యాపారవేత్త రామ్‌స్వరూప్ ముండ్ ధంతేరస్ సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తన వద్ద పనిచేస్తున్న సుమారు 21 మంది ఉద్యోగులకు భారీ మొత్తంలో నగదును పంపిణీ చేశారు. రూ.500, రూ.200, రూ.100, రూ.50, రూ.20, రూ.10 నోట్ల కట్టలను ఉద్యోగులకు అందించారు. ఒక్కొక్క ఉద్యోగికి రూ.88 వేల చొప్పున ఇవ్వడంతో మొత్తం మీద సుమారు రూ.18.48 లక్షలను బోనస్‌గా పంపిణీ చేసినట్లయింది.రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాకు చెందిన రామ్‌స్వరూప్ ముండ్.. అందరూ దీపావళిని సంతోషంగా, సుసంపన్నంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ బహుమతులు అందించినట్లు తెలిపారు. డబ్బు అందుకున్న ఓ మహిళా ఉద్యోగి భావోద్వేగానికి గురవడం అక్కడున్న వారిని కదిలించింది.

ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.. ఇది ఒక్క ఏడాదికే పరిమితమైన కార్యక్రమం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ప్రతి ధంతేరస్ సందర్భంగా తన ఉద్యోగులకు ఇలా నగదు బహుమతులు అందిస్తున్నారు. వ్యాపారంలో తనకు తోడుగా నిలిచే ఉద్యోగుల సంతోషాన్ని కూడా తన బాధ్యతగా భావిస్తూ ఆయన చేస్తున్న ఈ పని ఇప్పుడు ప్రశంసలు అందుకుంటోంది. నిజమైన పండుగ సంతోషం అంటే మనతో పాటు పనిచేసే వారినీ ఆనందంగా ఉంచడమేనని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

కోహ్లీ, రూట్ కాదు.. అశ్విన్ ఫేవరెట్ ఐదుగురు బ్యాటర్లు వీళ్లే



టీమిండియా మాజీ స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుత క్రికెట్‌లో తనకు నచ్చిన ఐదుగురు బ్యాటర్ల పేర్లు వెల్లడించాడు. ఈ జాబితాలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లకు చెందిన ఆటగాళ్లకు చోటు దక్కింది. అయితే ఈ ఐదుగురిలో ఒకరు మినహా మిగిలిన నలుగురూ తమ జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. విరాట్ కోహ్లీ, జో రూట్ పేర్లను పరిగణనలోకి తీసుకోవడం లేదని ముందే చెప్పిన అశ్విన్, ఆ తర్వాత తన ఫేవరెట్ ఐదుగురిని ఎంపిక చేశాడు.

అశ్విన్ ఫేవరెట్ ఐదుగురు బ్యాటర్లు వీళ్లే

సోనీ స్పోర్ట్స్ కార్యక్రమంలో మాట్లాడిన అశ్విన్ తన ఫ్యాబ్-5 జాబితాను ప్రకటించాడు. ఇందులో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఇంగ్లండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్, ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్, వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్, సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఉన్నారు. వీరిలో ట్రావిస్ హెడ్ మినహా మిగిలిన నలుగురూ తమ జాతీయ జట్లకు కెప్టెన్లుగా ఉన్నారు. ప్రస్తుత క్రికెట్‌లో వీరు చూపిస్తున్న ప్రదర్శన, ఆటతీరును దృష్టిలో పెట్టుకుని అశ్విన్ ఈ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.కోహ్లీ, రూట్ పేర్లను పక్కన పెట్టిన అశ్విన్‌తన ఎంపిక గురించి చెబుతూ.. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ, జో రూట్‌ను చేర్చడం లేదని అశ్విన్ స్పష్టం చేశాడు. ఆ తర్వాత మొదట శుభ్‌మన్ గిల్ పేరును చెప్పాడు. అనంతరం హ్యారీ బ్రూక్, ట్రావిస్ హెడ్‌లను ఎంపిక చేశాడు. నాలుగో స్థానంలో షాయ్ హోప్‌కు చోటిచ్చాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడని, టీ20లతో పాటు ఇతర ఫార్మాట్లలోనూ రాణిస్తున్నాడని అశ్విన్ ప్రశంసించాడు. చివరగా టెంబా బవుమాను

రూ.123కే జియో రీఛార్జ్‌ప్లాన్.. 28 రోజుల వ్యాలిడిటీ.. అన్‌లిమిటెడ్ కాల్స్!



మీరు ప్రతి నెలా మీ మొబైల్ రీఛార్జ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయకూడదనుకుంటే, రిలయన్స్ జియో రూ.123 ప్రీపెయిడ్ ప్లాన్ మీకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ప్లాన్ 28 రోజుల వ్యాలిడిటీతో కాలింగ్, డేటా, మీ వంటి ప్రయోజనాలను అందిస్తుంది. కానీ రీఛార్జ్ చేసే ముందు, ఒక ముఖ్యమైన విషయం తెలుసుకోవడం ముఖ్యం. ఈ ప్లాన్ ప్రతి జియో యూజర్ కోసం కాదు. ఇది ప్రత్యేకంగా జియో ఫోన్ వినియోగదారులకు మాత్రమే అనుకూలంగా ఉంటుంది. మీ వద్ద జియో ఫీచర్ ఫోన్ ఉండి, తక్కువ ఖర్చుతో కాలింగ్ ఉపయోగించుకోవాలనుకుంటే ఈ ప్లాన్ అందిస్తుందో తెలుసుకుందాం.జియో రూ.123 ప్లాన్‌లో మీకు ఏమి లభిస్తుంది?ఈ రిలయన్స్ జియో ప్రీపెయిడ్ ప్లాన్ ధర రూ.123, దీనికి 28 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. అంటే, రీఛార్జ్ చేసిన తర్వాత మీరు సుమారు నాలుగు వారాల పాటు దీని ప్రయోజనాలను పొందవచ్చు. డేటా విషయానికి వస్తే.. ఈ ప్లాన్‌తో కంపెనీ రోజుకు 500వీదీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. 28 రోజులకు మీకు మొత్తం 14+దీ డేటా లభిస్తుంది. మీరు తేలికపాటి ఇంటర్నెట్ బ్రౌజింగ్ చేసినా, సందేశాలు పంపినా, లేదా అవసరమైనప్పుడు ఆన్‌లైన్ సేవలను ఉపయోగించినా ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.యితే రోజువారీ 500వీదీ డేటా పరిమితి అయిపోయిన తర్వాత, ఇంటర్నెట్ వేగం 64ఖఎజూంకి పడిపోతుంది. దీనివల్ల అధిక వేగవంతమైన ఇంటర్నెట్ అవసరమయ్యే పనులను చేయడం కష్టంగా ఉంటుంది. అపరిమిత కాల్స్, 300 మీల ప్రయోజనం: ఈ ప్లాన్ కేవలం డేటాను మాత్రమే కాకుండా, కాల్స్, మెసేజింగ్‌ను కూడా అందిస్తుంది. వినియోగదారులు లోకల్, ూణ నంబర్లకు అపరిమితంగా కాల్స్ చేసుకోవచ్చు. అదనంగా, ఈ ప్లాన్ చెల్లుబాటు కాలంలో మొత్తం 300 మీ మెసేజ్‌లు కూడా అందుబాటులో ఉంటాయి. అందుకే మీరు మీ ఫోన్‌ను ప్రధానంగా కాల్స్ చేయడానికి, ముఖ్యమైన మెసేజ్‌లు పంపడానికి ఉపయోగిస్తుంటే, ఈ ప్లాన్ మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు. అయితే రీఛార్జ్ చేసే ముందు మీ నంబర్‌కు ఈ ప్లాన్ అందుబాటులో ఉందో లేదో, ప్రస్తుత నిబంధనలను తప్పకుండా తనిఖీ చేసుకోండి. జియోసావన్, జియోటీవీకి కూడా యాక్సెస్: కంపెనీ రూ.123 ప్లాన్‌తో పాటు మరో రెండు అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తోంది. వీటిలో జియోసావన్, జియోటీవీకి యాక్సెస్ కూడా ఉంది. దీని ద్వారా వినియోగదారులు సంగీతం వినవచ్చు. అందుబాటులో ఉన్న టీవీ కంటెంట్‌ను చూడవచ్చు. అయితే, ఈ సేవల

వీరూ కొడుకుపై పాక్ స్పిన్నర్ ప్రతాపం.

వికెట్ తీసి మరీ సెండాఫ్ ఇచ్చిన పాక్ బౌలర్ పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటే భారత క్రికెట్‌లో ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. అలాంటి హై-వోల్టేజ్ పోరులో టీమిండియా యువ ఆటగాడు ఆర్యవీర్ సెహ్వాగ్‌కు చేదు అనుభవం ఎదురైంది. భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడైన ఆర్యవీర్.. అండర్-19 ఆసియా కప్ మ్యాచ్‌లో 22 పరుగులకే ఔటయ్యాడు. అతడి వికెట్ తీసిన పాక్ స్పిన్నర్ నిఖాబ్ షఫీక్ మైదానంలోనే ఘాటుగా సెండాఫ్ ఇచ్చాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.ఆరంభంలోనే కష్టాలుఒమన్‌లోని అల్ అమరత్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా భారత్, పాకిస్థాన్ అండర్-19 జట్ల మధ్య ఈ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే పాక్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత బ్యాటర్లు పరుగులు సాధించడానికి ఇబ్బంది పడ్డారు. కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. వికెట్ కీపర్ బ్యాటర్ వీకే వినీత్ 8 పరుగులకే ఔటయ్యాడు. దీంతో భారత్ ఆరంభంలోనే ఒత్తిడిలో పడింది.భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచ్ ఇచ్చిన ఆర్యవీర్ఈ పరిస్థితుల్లో క్రీజులో ఉన్న ఆర్యవీర్ సెహ్వాగ్‌పై జట్టు ఆశలు పెట్టుకుంది. అయితే పాక్ బౌలర్లను ఎదుర్కొంటూ అతను వేగంగా పరుగులు చేయలేకపోయాడు. నిఖాబ్ షఫీక్ వేసిన 17వ ఓవర్‌లో బంతిని బౌండరీ దాటించేందుకు ఆర్యవీర్ స్వీప్ షాట్ ఆడాడు. కానీ బంతి బ్యాట్‌కు సరిగ్గా తగలకపోవడంతో డీప్ మిడ్ వికెట్‌లో ఉన్న మహమ్మద్ సయ్యమ్ క్యాచ్ అందుకున్నాడు. దీంతో 40 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్‌తో 22 పరుగులు చేసిన ఆర్యవీర్ ఇన్నింగ్స్ ముగిసింది.

పతనమవుతున్న బంగారం, వెండి ధరలు.. తులం ఎంతంటే..



ప్రతి రోజు బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల గత రెండు, మూడు రోజుల నుంచి బంగారం, వెండి ధరలను చూస్తే భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా నవంబర్ 9న తులం బంగారం ధర రూ.1,43,560 వద్ద కొనసాగుతోంది. అయితే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. అయితే ప్రతి రోజు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యన బంగారం, వెండి ధరలు అప్‌డేట్ అవుతుంటాయి.

ధంతేరస్ పండుగ సందర్భంగా బంగారం, వెండి కొనుగోలు చేసే వినియోగదారులకు మంచి అవకాశం లభించింది. ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. మార్కెట్ పతనం విలువైన లోహాల ధరలను తగ్గించడంతో బంగారం, వెండి ధరలు కొనుగోళ్లు పెరిగాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,590 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,740 వద్ద ట్రేడవుతున్నాయి.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,560 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,31,590 వద్ద ట్రేడవుతున్నాయి.

ఇక వెండి ధరల విషయానికొస్తే.. కిలో వెండి ధర రూ.2,04,900 వద్ద ట్రేడవుతోంది.



నాగదుర్గ మజాకా.. తీన్మార్ డ్యాన్స్‌తో అదరగొట్టింది..

ప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా సెన్సేషన్ నాగదుర్గ నాయికగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం'. వచ్చే నెల 11న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'బారాత్ బీట్' మాస్ సాంగ్ విడుదలయ్యింది. కొత్త పెళ్లికూతురు గెటప్‌లో నాగదుర్గ వేసిన ఎనర్జిటిక్ తీన్మార్ స్టెప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.సోషల్ మీడియాలో ఫోక్ సాంగ్స్ ద్వారా విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది నాగదుర్గ. ఇప్పటివరకు ఎన్నో పాటలలో కనిపించిన ఆమె ఇప్పుడు వెండితెరపై కథానాయికగా సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ప్రియదర్శి హీరోగా, నాగదుర్గ కథానాయికగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఇడుపు కాయితం. తెలంగాణ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే మంచి క్యూరియాసిటీ నెలకొంది. ఇదివరకు విడుదలైన పాటలు అటు యూట్యూబ్, ఇటు సోషల్ మీడియాలో దుమ్ములేపాయి. ఇక ఈ మూవీ పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే దీపావళి సందర్భంగా ఈ సినిమాను మంచి మాస్ సాంగ్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇందులో ఎప్పటిలాగే నాగదుర్గ డ్యాన్స్ ఇరగదీసింది. పెళ్లైన తర్వాత సాగే బరాత్ లో ప్రియదర్శికి ఝలక్ ఇచ్చింది. సాంప్రదాయ పట్టు చీర ధరించి, తలపై తలపాగాతో కొత్త పెళ్లికూతురిగా నాగదుర్గ వేసిన మాస్ తీన్మార్ స్టెప్స్ యూత్ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు 'సుకుమార్ రైటింగ్స్' , 'బన్నీ వాస్' సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. వంప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా సెన్సేషన్ నాగదుర్గ నాయికగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం'. వచ్చే నెల 11న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'బారాత్ బీట్' మాస్ సాంగ్ విడుదలయ్యింది. కొత్త పెళ్లికూతురు గెటప్‌లో నాగదుర్గ వేసిన ఎనర్జిటిక్ తీన్మార్ స్టెప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.శేరెడ్డి దొండపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ బొబ్బిలి అందించిన అదిరిపోయే జానపద బీట్స్, డ్రమ్స్ మోతకు తగ్గట్టుగా నాగదుర్గ చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ పర్ఫార్మెన్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.పల్లెటూరి వివాహ వేడుకల వాతావరణంలో సాగే ఈ పాటలో హీరో ప్రియదర్శి, ఇతర నటీనటుల హావభావాలు కూడా చాలా సహజంగా ఉన్నాయి. ఈ మాస్ సాంగ్ విడుదలైన తక్కువ సమయంలోనే యూట్యూబ్‌లో లక్షలాది వ్యూస్‌తో దూసుకుపోతూ ట్రెండింగ్‌లో నిలిచింది. అన్ని పూర్తి చేసుకుని ఈ చిత్రం డిసెంబర్ 11, 2026న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



రామాయణ లాగే వారణాసి కూడా.. మహేష్ బాబు సినిమా కోసం రాజమౌళి మాస్టర్

రాజమౌళి దర్శకత్వంలో , మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'వారణాసి' సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయింది. ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా, ప్రపంచంలోని పలు భాషల్లోకి డబ్ చేస్తున్నారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి ప్రపంచ స్థాయి వీఎఫ్ఎక్స్ (ఎఖీశ) మరియు ఇతర సాంకేతికతలను జోడిస్తున్నారు. వీటన్నిటితో పాటు, సినిమా పంపిణీ, ఇతర మార్కెటింగ్ ప్రక్రియలు కూడా ప్రారంభమయ్యాయి. ప్రపంచ సినిమా పరిశ్రమలోని ఒక దిగ్గజ సంస్థ 'వారణాసి' సినిమా విడుదల హక్కుల కొనుగోలుకు ఆసక్తి చూపించినట్లు సమాచారం. 'వారణాసి' ప్రపంచ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం. భారతీయులే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో విదేశాల్లోనూ జక్కన్న సినిమాలకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఇప్పుడు వారణాసి కూడా అంతకు మించి ఆడుతుందని సినిమా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో వారణాసి సినిమా విడుదల హక్కులను కొనుగోలు చేయడానికి పెద్ద పెద్ద కంపెనీలు క్యూలో ఉన్నాయి. ముఖ్యంగా, ప్రపంచ సినీ రంగంలో గొప్ప పేరు సంపాదించిన అతిపెద్ద నిర్మాణ, పంపిణీ సంస్థ అయిన సోనీ కూడా ఈ వరుసలో ఉండడం గమనార్హం ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా నిర్మాణ, పంపిణీ మరియు ఆడియో సంస్థ అయిన సోనీ, ఇప్పుడు 'వారణాసి' సినిమా విదేశీ విడుదల హక్కులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. ఇటీవల, ఇదే సోనీ సంస్థ 'రామాయణం' అనే భారతీయ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేసింది. భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 వేల స్క్రీన్లలో ఈ చిత్రం విడుదల కాగా, దీనికి ప్రధాన కారణం సోనీ పంపిణీ సంస్థే. ఇప్పుడు 'వారణాసి' చిత్రాన్ని కూడా సోనీ సంస్థ పంపిణీ చేయాలని నిర్ణయించుకుంది దీనిపై ఇప్పటికే చిత్ర నిర్మాతలతో మాట్లాడి పంపిణీ హక్కులను కొనుగోలు చేయడానికి ఆసక్తిని వ్యక్తం చేసింది. ఒకవేళ సోనీ 'వారణాసి' చిత్రాన్ని పంపిణీ చేస్తే, భారతదేశంలోని మరే ఇతర సినిమాకు లేని విధంగా ఇది భారీ స్థాయిలో విడుదల అవుతుంది. 'వారణాసి' భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. ఈ సినిమాను భారతదేశం, అంటార్కిటికా,

సాయి పల్లవి చేతికి ఉండే ఈ మాల ప్రత్యేకత ఏంటో తెలుసా?



దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సాయి పల్లవికి ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మేకప్ కంటే సహజత్వానికే ప్రాధాన్యమిస్తూ, సినిమల ఎంపికలోనూ తన దైన దారిలో వెళుతోన్న ఈ బ్యూటీకి కోట్ల మంది అభిమానులు ఉన్నారు. కేవలం అందం, అభినయంతోనే కాదు.. తన వ్యక్తిత్వంతోనూ ప్రేక్షకులు, అభిమానుల మనసులు గెల్చుకుందీ అందాల తార. సౌత్ లో నెంబర్ వన్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతోన్న సాయి పల్లవి ఏక్ దిన్ సినిమాతో బాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. అయితే ఈ సినిమా పెద్దగా ఆడలేదు. కానీ ఎప్పటిలాగే తన యాక్టింగ్ తో ఆడియెన్స్ ను మెస్మరైజ్ చేసిందీ లేడీ పవర్ స్టార్. ఇక ఇప్పుడు 'రామాయణ' సినిమాతో నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతోంది సాయి పల్లవి. సీతమ్మ పాత్రలో ఆమె అందం, అభినయానికి అందరూ ముగ్ధులవుతున్నారు. సినిమాల సంగతి పక్కన పెడితే.. ఇతర సెలబ్రిటీలతో పోలిస్తే సాయి పల్లవి లైఫ్ స్టైల్ కూడా చాలా డిఫరెంట్ గా ఉంటుంది. స్టార్ సెలబ్రిటీ అయినా సింపుల్ గా ఉంటుందీ అందాల తార. అలాగే ఆమెకు దైవ చింతన ఎక్కువ. ఇదిలా ఉంటే కెరీర్ మొదటి నుంచే సాయి పల్లవి చేతిలో ఓ రుద్రాక్ష కన్పిస్తుంటుంది. ఆన్ స్క్రీన్ అయినా, ఆఫ్ స్క్రీన్ అయినా ఈ జపమాల న్యాచురల్ బ్యూటీ చేతికి ఉండాల్సిందే. రీసెంట్ గా రామాయణ సినిమా ప్రమోషన్లలోనూ చేతిలో రుద్రాక్ష పట్టుకుని కన్పించడం అందరి దృష్టిని ఆకర్షించాలా డిఫరెంట్ గా ఉంటుంది. స్టార్ సెలబ్రిటీ అయినా సింపుల్ గా ఉంటుందీ అందాల తార. అలాగే ఆమెకు దైవ చింతన ఎక్కువ. ఇదిలా ఉంటే కెరీర్ మొదటి నుంచే సాయి చింది సాయి పల్లవి. మరి దీని వెనుక ఉన్న సీక్రెట్ ఏంటో తెలుసా?



ఇట్లు అర్జున' నాగార్జునకు బాగా నచ్చింది.

కింగ్ నాగార్జున సమర్పణలో తెరకెక్కుతున్న చిత్రం 'ఇట్లు అర్జున'. అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నారు. మహేష్ ఉప్పల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు వెంకీ కుడుముల ఈ సినిమాతో నిర్మాతగా కూడా పరిచయం అవుతున్నారు. ఆయన కొత్తగా ప్రారంభించిన వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలని పెంచింది. 'ఇట్లు అర్జున' నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.నిర్మాతగా మీ మొదటి సినిమాగా 'ఇట్లు అర్జున' కథను ఎంచుకోవడానికి కారణమేమిటి?-ఒక మంచి కథతో నిర్మాణ రంగంలోకి రావాలని ఎప్పటి నుంచో ఉండేది. డైరెక్టర్ మహేష్ చెప్పిన ఈ కథ నాకు చాలా నచ్చింది. చాలా ఇంట్రెస్టింగ్ స్టోరీ ఇది. నా తొలి నిర్మాణానికి బాగుంటుందనిపించింది.అనీష్ మీకు ఎలా పరిచయమయ్యారు?-అనీష్ నాకు ఎప్పటి నుంచో పరిచయం. తనకి నా సినిమాలంటే ఇష్టం. నా ఆఫీస్‌కి తరచూ వస్తుండేవారు. మేము సినిమాల గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్లం.తను సినిమా కోసం చాలా కష్టపడతాడు. ఒక రోజులో దాదాపు నటన కోసం, డ్యాన్స్ కోసం, యాక్షన్ కోసం చాలా సమయం కేటాయిస్తాడు. ఈ కథకు ఫ్రెష్ హీరో అయితే బాగుంటుందనిపించింది. ఇది మూగవాడి క్యారెక్టర్. సో, ఇదివరకు తెలిసిన క్యారెక్టర్ అయితే ఆడియన్స్ కన్విన్స్ అవుతారో లేదో తెలియదు. అందుకే ఫ్రెష్‌గా ఉంటుందని అనీష్‌ను తీసుకోవడం జరిగింది. అలాగే అనస్వరాకి కథ చెప్పాం. తనకి కూడా చాలా నచ్చింది.
-అనీష్ యాక్షన్ చాలా అద్భుతంగా చేశాడు. ఎక్కడా మేము డూప్‌ను ఉపయోగించలేదు. యాక్షన్ అంతా తనే స్వయంగా చేశాడు. అనీష్ కోసం నా డైరెక్షన్‌లో ఒక సినిమా చేసే ఆలోచన కూడా ఉంది.-ఈ సినిమాకు నేను నిర్మాతగా కొత్త, డైరెక్టర్ కొత్త, హీరో కొత్త. ఇలా అందరం కొత్తవాళ్లం కాబట్టి ఒక టీమ్ వర్క్‌లాగా ఈ సినిమా



కొత్త బాధ్యతల్లో బిగ్‌బాస్ విన్నర్ కౌశల్.. ఏకంగా అంతర్జాతీయ స్థాయిలో

అంతర్జాతీయ స్థాయిలో గత 25 సంవత్సరాలుగా విశేష గుర్తింపు, ప్రజాదరణ పొందిన ప్రతిష్ఠాత్మక 'మిస్ అండ్ మిస్టర్ ప్లానెట్' అంతర్జాతీయ అందాల పోటీలకు భారతదేశం, అమెరికా నేషనల్ డైరెక్టర్‌గా ప్రముఖ నటుడు, మోడల్, బిగ్‌బాస్ తెలుగు సీజన్-2 విజేత కౌశల్ మండ ఎంపిక కావడం భారతీయులందరికీ గర్వకారణమని పలువురు అభినందిస్తున్నారు. మోడలింగ్, ఫ్యాషన్, నటన రంగాల్లో సుమారు 30 సంవత్సరాల అపార అనుభవం కలిగిన కౌశల్ ఇప్పటివరకు వేలాది మోడలింగ్ షూట్స్‌లో పనిచేయడంతో పాటు, 3,000 మందికి పైగా మోడల్స్‌కు శిక్షణ అందించారు. అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో ఫ్యాషన్ షోలు, ప్రకటనలు, అందాల పోటీలతో ఆయనకు విశేష అనుబంధం ఉంది. ఇంతటి అనుభవం, ప్రతిభ కలిగిన కౌశల్ మండకు రెండు దేశాల నేషనల్ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడం విశేషం. నేషనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంతో పాటు అమెరికాలోని ప్రతిభావంతులైన మోడల్స్‌ను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించి, ప్రపంచ వేదికపై ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దే బాధ్యతను కౌశల్ మండ చేపట్టారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన అనేకమంది అభ్యర్థుల ఫొటోలు, వివరాలను పరిశీలించి, కఠినమైన స్క్రూటినీ అనంతరం ప్రతిభావంతులను ఎంపిక చేశారు.భారతదేశం తరఫున ఎంపికైనవారు:
ఈషాన్ యెల్దే (19 సంవత్సరాలు): ఆరడుగుల రెండు అంగుళాల ఎత్తు కలిగిన ఈషాన్‌ను మిస్టర్ ప్లానెట్ పోటీలకు ఎంపిక చేశారు. శారీరకంగా, మానసికంగా మోడలింగ్ రంగానికి ఎంతో అనుకూలమైన ప్రతిభ కలిగిన ఈషాన్, ఇటీవల నిర్వహించిన మిస్టర్ టీన్స్ సౌత్ ఇండియా పోటీల్లో ఫస్ట్ రన్నరప్‌గా నిలిచాడు. తన ప్రతిభ, వ్యక్తిత్వం, ఫిట్‌నెస్‌తో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి మంచి పేరు తీసుకురాగలడనే నమ్మకంతో కౌశల్ మండ ఆయనను ఎంపిక చేశారు.అశ్రిత నీలకంఠం: హైదరాబాద్‌కు చెందిన మెడికల్ విద్యార్థిని అశ్రిత నీలకంఠంను మిస్ ప్లానెట్ పోటీలకు భారతదేశం తరఫున ఎంపిక చేశారు. ఇటీవల జరిగిన మిస్ టీన్స్ సౌత్ ఇండియా పోటీల్లో విజేతగా నిలిచిన



ఓటీటీలో రీసెంట్ సూపర్ హిట్ 'గరివిడి లక్ష్మి

ఈ ఏడాది దసరాకు చాలా సినిమాలే వచ్చాయి. రజనీకాంత్ జైలర్ 2, విజయ్ దేవరకొండ రణబాలి వంటి పెద్ద సినిమాలతో పాటు అనుపమా పరమేశ్వరన్ క్రేజీ కల్యాణం, ఆనంది గరివిడి లక్ష్మి వంటి సినిమాలు కూడా ఆడియెన్స్ ను అలరించాయి. అయితే వీటిలో గరివిడి లక్ష్మి అందరి దృష్టిని ఆకర్షించింది. ఉత్తరాంధ్ర జానపద కళారూపమైన బుర్రకథకు ప్రాణం పోసిన దిగ్గజ కళాకారిణి రెడ్డి విజయలక్ష్మి (గరివిడి లక్ష్మి) జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. తెలుగమ్మాయి ఆనంది లీడ్ రోల్ లో నటించింది. ఎలాంటి అంచనాలు లేకుండా దసరా కానుకగా రిలీజైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. జైలర్ 2, రణబాలి వంటి స్టార్ హీరోల సినిమాలను తట్టుకుని మరీ మంచి కలెక్షన్లు రాబట్టింది. గౌరి నాయుడు జమ్ము తెరకెక్కించిన గరివిడి లక్ష్మి సినిమాలో ఆనంది టైటిల్ రోల్ పాత్రలో అద్భుతంఆ నటించింది. అలాగే ఆమెతల్లి పాత్రలో సీనియర్ హీరోయిన్ రాశి తన యాక్టింగ్ తో మెప్పించారు. వీరితో పాటు వీకే నరేశ్, రాగ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, కుశాలిని తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. థియేటర్లలో సంచలన విజయం సాధించిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో గరివిడి లక్ష్మి ఓటీటీ స్ట్రీమింగ్ కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ గా మారింది.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్





పెద్దపల్లి, నవంబర్- 9, ప్రజాబలం ప్రతినిధి: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన మేరుగు.లచ్చయ్య సర్వే నెంబర్లు 316/ఈ లో 26 గుంటల భూమి, సర్వేనెంబర్ 430లో 6గుంటల భూమి, సర్వే నెంబర్ 434/ఏ లో 6గుంటల భూమి పాసు పుస్తకంలో నమోదు చేయాలని కొరకు దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పాలకుర్తి కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన కర్రె భాగ్యలక్ష్మి తనకు గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ అమలు కావడంలేదని దరఖాస్తు చేసుకోగా ఓదెల ఎంపీడీవో కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలిగేడు మండలం లోకాపేట గ్రామానికి చెందిన పాపని. అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హోసింగ్ కు రాస్తూ పరిశీలించాలని ఏవో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వినియోగంలో లేని మరుగుదొడ్లు పేరుకు మాత్రమే స్వచ్ఛభారత్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 09ఏటూరు నాగారం :ఏటూరు నగరం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నిర్మించిన స్వచ్ఛభారత్ సామాజిక మరుగుదొడ్లు దూర ప్రాంతాల నుంచి బస్టాండ్ కు ప్రయాణికులు రావడంతో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన మరుగుదొడ్లు నీటి చుక్క లేక కప్పు కొడుతున్నాయి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కార్యదర్శి కనుల ముందు కనబడుతున్న పట్టింపు లేని పరిస్థితి ఇది అదనుగా బస్టాండ్ లో నిర్మించిన మరుగుదొడ్లు ప్రయాణికుల వద్ద నుంచి పది నుంచి 20 రూపాయలు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారు లక్షల పెట్టి కట్టించిన స్వచ్ఛ భారత్ మరుగుదొడ్లు మాత్రం నిరుపయోగంగా మారాయి పట్టింపు లేకపోవడంతో ఎక్కడచూసిన కంపు కొడుతూ చెత్తాచెదారంతో నిండిపోయాయి దీనితో ప్రయాణికులు ఆ ప్రాంతానికి వెళ్లడంతో ముక్కులు మూసుకుని వస్తు న్నారు దీనిపై ఏ ఆర్టీసీవారు గాని పట్టించుకోవడం స్వచ్ఛభారత్ ను అవమానపరిచినట్టేనని ప్రయాణికులు తెలియజేశారు ఇప్పటికైనా సర్పంచ్ గాని కార్యదర్శి గాని మండల అధికారి దీనిపై చర్యలు తీసుకొని వెంటనే ప్రయాణికులకు అందుబాటులో ఉంచే విధంగా చూడాలని అధికారులను ప్రయా ణికులు కోరారు

మానవ శరీరము లాంటిదే భూమి
రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించాలి

■ ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 09 ఏటూరునాగారం : వ్యవసాయ శాఖ ములుగు జిల్లా ఆత్మ ఆధ్వర్యంలో నేల ఆరోగ్య కార్డు సిఫారసుల ఆధారంగా రసాయనిక ఎరువులను సమతుల్యంగా వినియోగించుకోవాలన్న దానిపై రైతులకు అవగాహన సదస్సు వాజేడు మండలంఏవో వాజీద్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిటమాట రఘు హాజరైనారు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ రామచందర్, ఉ స్వామి హాజరై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందిములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు మాట్లాడుతూ.. మానవ శరీరము ఒక వ్యవసాయ క్షేత్రం లాంటిది మనము తినే ఆహారములో రసాయనిక పదార్థాలు వాడి పండించిన పంటను తింటే అనారోగ్యానికి గురైతాము అట్లాగే భూమి లో మనం పండించే పంటలకు ఆవు పేడతో గాని, కోళ్ల పేడతో గాని, వివిధ రకాల జంతువుల పెండతో సేంద్రియ వ్యవసాయం చేస్తే అదే విధంగా జీవామృతంతో వ్యవసాయం చేస్తే అలాంటి పంటను తింటే మనుషులు కూడా ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు.భూమికి నత్రజని పొటాష్ బాస్వరం మాంగనీయం, మెగ్నీషియం కాలుష్యం అల్యూమినియం, మైదం తదితరుల పోషకాలు ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో , ఏఈఓ జాఫర్ , ముక్కెరలాలయ ముమ్మనేని రమేష్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

వేంసూరులో కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి



■ 8 మంది అరెస్ట్.. 13 బైక్‌లు, 6 సెల్‌ఫోన్లు, 3 కోడిపుంజులు స్వాధీనం..

సత్తుపల్లి , ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 9: ఖమ్మం జిల్లా వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌడవరం గ్రామ తండా సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించి, కోడిపందేలు ఆడుతూ పందాలు కాస్తున్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. పోలీసులను గమనించిన మరికొందరు వ్యక్తులు తమ మోటార్ సైకిళ్లను అక్కడే వదిలి పరారయ్యారు. పోలీసులు సంఘటనా స్థలంలో మూడు కోడి పుంజులు, పందెం నగదు రూ.3,100, వివిధ కంపెనీలకు చెందిన 13 మోటార్ సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని వేంసూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. కోడిపందేలు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తాళ్లపెంట శివారులో కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి..

■ ముగ్గురు వ్యక్తులు అదుపులోకి.. మరో నలుగురు పరారీ

■ 3 కోడిపుంజులు, 3 మోటార్ సైకిళ్లు, రూ.1,580 నగదు స్వాధీనం



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 9: ఖమ్మం జిల్లా వి.ఎం. బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లపెంట గ్రామ శివారులో కోడిపందేల స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి నిర్వహించారు. గ్రామ శివారులోని నరసింహస్వామి చెరువు సమీపంలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి కోడిపందేలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై షాకీర్ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో కోడిపందేలు నిర్వహిస్తున్న ఏడుగురిలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోగా, పోలీసుల రాకను గమనించిన మరో నలుగురు అక్కడి నుంచి పరారయ్యారు. సంఘటనా స్థలంలో పందేల కోసం ఉపయోగిస్తున్న మూడు కోడిపుంజులు, రూ.1,580 నగదు, మూడు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సత్తుపల్లి రూరల్ సీఐ ఆదేశాల మేరకు వి.ఎం. బంజారా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. కోడిపందేలు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

జంతువులను చంపుతున్నారని అమాయక యువకులపై కేసులు పెడుతున్న

■ సౌత్ రేంజ్ అబ్దుల్ రెహమాన్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 09ఏటూరు నాగారం :ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సౌత్ రేంజ్ వన్యప్రాణీ సంరక్షణ కేంద్రం అడవి శాఖ రేంజర్ అబ్దుల్ రెహమాన్ ఎవరి మాట వినని సీతయ్యగా వ్యవహరి స్తున్నారు ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన చింతకింది రమేష్ అనే యువకున్ని శనివారం ఉదయం నీతో పని ఉందంటూ ఫారెస్ట్ ఆఫీసు తీసుకెళ్లి అతనిని భయభ్రాంతులకు గురి చేస్తూ నీపై కేసు నమోదు చేస్తున్నానని మీరు అడివి జంతువులను వేటాడుతున్నారని వాటి మాంసం అమ్ముతున్నారని చెప్పి అతనిని బెదిరించి కేసు నమోదు చేశారు బాధితుడు మాట్లాడుతూ నాకు ఎలాంటి సంబంధం లేదు ఇంటి వద్ద ఉన్న వారిని తీసుకొని వచ్చి నాపై కేసు నమోదు చేశారని నా వద్ద ఎలాంటి వైర్లు గాని కరెంటు తీగలు గాని దుప్పి కానీ దుప్పి మాంసం గాని ఎలాంటి ఆధారాలు లేకుండా నన్ను ఇంటి వద్ద ఉన్నవాడిని తీసుకొని వచ్చి నాపై కేసు పెట్టారని ఇష్టం వచ్చినట్టు కొట్టారని బాధితుడు తెలిపాడు దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు

కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మందికి దీపావళి కానుక ఇచ్చింది

■ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 09 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :నాలుగున్నర లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్ల మంజూరు,ప్రక్రియను కొడంగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు, హకీంపేటలో మహిళా సంఘాలతో సమావేశమైన సీఎం, కొత్త పింఛనుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు, అనంతరం సీఎం ప్రసంగించారు, రాష్ట్రంలో కొత్తగా 4.50, లక్షల పింఛన్లు మంజూరు చేస్తే, అందులో 3.50, లక్షల మంది మహిళలే ఉన్నారని రేవంత్ రెడ్డి వెల్లడించారు, ఆడబిడ్డలకు భరోసా ఉండాలనే ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇళ్లు కూడా మహిళలపేరిట ఇచ్చామన్నారు, మహిళలపై ఆర్థికభారం తగ్గించాలని ఉచితంగా సన్నబియ్యం, 200, యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇస్తున్నట్లు వివరించారు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తే ప్రతిపక్ష పార్టీ నేతలు ఆటోడ్రైవర్లతో గొడవ చేయించారనిమండిపడ్డారు, ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలనే వారిని తరిమి కొట్టాలన్నారు,70, ఏళ్లలో ఏముఖ్యమంత్రి చేయని పథకాలు తీసుకువచ్చానన్న రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో 3.40 కోట్ల మందికి సన్నబియ్యం ఉచితంగా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా,మార్చడమే తన జీవిత లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల ఆశీర్వాదం వల్లే తాను ఈస్థాయిలో ఉన్నానని తెలిపారు. తాను అడిగిన దానికంటే ఆడబిడ్డలు ఎక్కువే ఇచ్చారని రేవంత్ తెలిపారు, ఇంకా కొత్తగా కోరుకొనే పదవులు ఏమీ లేవన్నారు,అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల యూని ఫాంలు కుట్టిచ్చేవని,పెట్రోల్ బంకుల నిర్వహణ మహిళలకే అప్పగించామన్నారు, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇందిరమ్మ క్యాంటీన్లుకేటాయించామన్నారు, బ్యాంకుల ద్వారా రూ.79,వేల కోట్లను మహిళలకు రుణాలుగా ఇచ్చామన్నారు. మహిళా సంఘాల రుణాలపై వడ్డీ రూ.1900, కోట్లను బ్యాంకులకు చెల్లించామన్నారు,పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనఅంతకుముందు, బొమ్రాస్పేటలో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, నూతన పోలీస్ స్టేషన్ భవనాలను,ముఖ్యమంత్రి ప్రారంభించారు,అనంతరం హకీంపేటలోని జడ్పీ స్కూల్, కళాశాల, పీహెచ్సీ భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు.....

పేద మహిళల అక్రమ అండాల సేకరణపైమహిళా కమిషన్ స్పందించడం హర్షణీయం



■ ఓబీసీ జాతీయ మహిళ అధ్యక్షురాలు వాని రెడ్డి

హైద్రాబాద్ నవంబర్ 9:నిరుపేద మహిళల నుండి అక్రమంగా అండాలు సేకరిస్తున్న వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ స్పందించడం పట్ల ఓబీసీ జాతీయ మహిళ అధ్యక్షురాలు వాని రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేవలం కొంతమంది ఎజెంట్లపైనే కేసులు నమోదు చేసి.. ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు వస్తున్న ఆసుపత్రులపై, ల్యాబ్ లపై కేసులు నమోదు చేయకుండా జాప్యం చేయడం శోచనీయమని వాణి రెడ్డి పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రులు, సెంటర్లపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.కానీ ఇప్పటి వరకు డాక్టర్ హుస్సేన్ జూడ కనిపెట్టకపోవడం వెనుక మాఫియా హస్తముందని వాని రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులు మరియు ఐవిఎఫ్ సెంటర్లపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవా వాలని వాని డిమాండ్ చేశారు.మహిళల శారీరక స్వేచ్ఛ, గౌరవం, ఆరోగ్యానికి సంబంధించి అక్రమంగా వ్యవహరించినవారు ఎంతటి వారైనా వారిపైన కేసులు నమోదు చేయాలని వాణి రెడ్డి డిమాండ్ చేశారు.

మనోజ్ రెడ్డి ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

హైద్రాబాద్ నవంబర్.9 ముషీరాబాద్ : నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.మనోజ్ రెడ్డి ఆధ్వర్యం లో శ్రీ శ్రీనివాస వృద్ధాశ్రమం లో 108 మంది కి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.వృద్ధులకు రెండు నెలల వరకు వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. రేవంత్ రెడ్డి అందిస్తున ప్రజాపాలన లోని ఆసరా పెన్షన్, ఉచిత బస్, రైతులకు ఉచిత విద్యుత్, నవంబర్ 19 న ప్రారంభించే ఇందిరమ్మ భీమా పథకం ప్రజలకు పేదలు ఎంతో ఉపయోగం జరుగుతుంది అని మనోజరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో శివాగౌడ్, రామారావు, లక్ష్మణ్ రావు,



రవి పాల్గొనారు.

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో బత్తుల కృష్ణ

హైద్రాబాద్ నవంబర్ 9:నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్ట భద్రుల నియోజక వర్గం నుండి ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ప్రముఖ న్యాయవాది హైకోర్టు అడ్వేకేట్ బత్తుల కృష్ణ పోటీ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుండే సాంఘిక సామాజిక న్యాయపరంగా పోరాటం చేస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చినట్లు తెలిపారు ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యూత్ కాంగ్రెస్ నాయకునిగా కొనసాగుతూ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఎన్ఎస్ఐ ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం ఉన్నట్లు తెలిపారు విద్యాపరంగా న్యాయపరంగా సామాజికపరంగా ప్రజలకు న్యాయవాదిగా సేవలందిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో కూడా చురుకైన పాత్రను పోషించానన్నారు. బీసీ కులాల ఐక్యవేదిక పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు జరిగే అన్యాయాలపై న్యాయ పరంగా పోరాటం చేస్తూ వారికి తగిన న్యాయం చేకూర్చినట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్ర బీసీ న్యాయ వాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలాగే సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ చేస్తున్నట్లులు



తెలిపారు ఎల్ఎల్ బి, ఎంపీల్ చేసి చేసిన బత్తుల కృష్ణ న్యాయవాదుల్లో తనకైనా గుర్తింపు పొందారు. న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గా తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేశారు.ఉమ్మడి వరంగల్ నల్లగొండ ఖమ్మం జిల్లాలోని విద్యావంతులు మేధావులు, మహిళలు, న్యాయవాదులు, టీచర్లు తనను బలపర్చి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నేడు వివిధ రాజకీయ పార్టీల్లో జెండాలు మోసి కార్యకర్తలకు సముచిత న్యాయం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చపువులు చదివి ఉద్యోగాలు లేక అటు రాజకీయాలలో ఉండలేక పోతున్నారని అలాంటి వారికి తాను దిక్సూచిగా నిలువాలన్నదే తన ముఖ్య ఉద్దేశం అన్నారు అలాంటివారికి మార్గదర్శకంగా నిలవడానికి తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించినట్లయితే ప్రభుత్వపరంగా చట్టపరంగా తగిన న్యాయం అందేలా చూస్తనన్నారు.. ఉమ్మడి నల్లగొండ, వరంగల్ ఖమ్మం ఎమ్మె ల్సీ ఎన్నికల్లో గెలుస్తానన్న ఆశాభావాన్ని బత్తుల కృష్ణ వ్యక్తం చేశారు

నిర్మాణ రంగంలో విదేశీ కొలువు

- టామ్‌కామ్ ద్వారా ఉద్యోగాల భర్తీ.. నెలకు రూ.34 వేల వరకు వేతనం
- జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక


మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 9: నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి కల్పించే దిశగా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) మరో అవకాశం కల్పిస్తోంది. యూఏఈలోని నిర్మాణ రంగంలో జనరల్ హెల్పర్లు, షట్టరింగ్ కార్పెంటర్లు, స్టీల్ కార్మికులు, మేస్త్రీల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. హెల్పర్లకు నెలకు రూ.27,080, ఇతర నైపుణ్య కార్మికులకు రూ.34,830 వరకు వేతనం అందించనున్నారు. 22 నుంచి 42 ఏళ్ల వయస్సు గల వారు అర్హులు. రెండేళ్ల ఒప్పందంతో నియామకాలు చేపట్టనున్నారు. ఎంపికైన వారికి ఉచిత విమాన టికెట్, వసతి, మూడు పూటల భోజనం, స్థానిక రవాణా సౌకర్యాలు కల్పించనున్నారు.ఆసక్తి గల అభ్యర్థులు 0803552 4946 హెల్ప్‌లైన్ లేదా 040-23342040 కార్యాలయ నంబరును సంప్ర దించాలి. వెబ్‌సైట్ ద్వారా కూడా వివరాలు తెలుసుకోవచ్చు. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎం.రాధిక తెలిపారు.

అమీర్ పేట్ ఎల్లారెడ్డిగూడలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో మర్పల్లి మండలం కొంశెట్టిపల్లికి చెందిన సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు

వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి(ప్రజాబలం), నవంబర్ 9: వికారాబాద్ జిల్లా: హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ ఎల్లారెడ్డిగూడలో వైభవంగా నిర్వహించిన సదర్ సమ్మేళనంలో మర్పల్లి మండలం కొంశెట్టిపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ యాదవ్ తన బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ద్వాపర యుగం నుండి యాదవులు తమ పూర్వీకుల ఆచార వ్యవహారాలను సాంప్రదాయబద్ధంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. దీపావళి మరుసటి రోజున మల్లయుద్ధ పోటీలు నిర్వహించడం, అలంకరించిన మదమెక్కిన దున్నపోతులను లొంగదీసుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం, అనంతరం బంధుమిత్రులతో కలిసి ఊరేగింపుగా వెళ్లడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని యాదవుల నమ్మకమని పేర్కొన్నారు. ఆ ఆనవాయితీ ప్రకారమే ఏటా సదర్ సమ్మేళనాన్ని ఎంతో కోలాహలంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు.సదర్ ఉత్సవ విశేషాలు: సాంప్రదాయ ప్రదర్శన: యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకల్లో 'యువరాజ్' వంటి ప్రసిద్ధ హర్యానా జాతికి చెందిన భారీ దున్నపోతులను ప్రత్యేకంగా అలంకరించి వీధుల్లో



ప్రదర్శించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సంస్కృతి - సంబరాలు డప్పు చప్పుళ్లు, తీన్మార్ నృత్యాలు, బాణసంచా కాల్పుల మధ్య యాదవ సోదరులు ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇది యాదవుల ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో చిన్నలు, పెద్దలు, యువకులు, మహిళలు, పురప్రముఖులు, విద్యావంతులు మరియు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని సదర్



సమ్మేళనాన్ని ఘనంగా విజయవంతం చేసినట్లు సుధాకర్ యాదవ్ వెల్లడించారు.

దీపావళి పండగ సంబరాల్లో పాల్గొన్న జై భవాని క్లాత్ వెంకట్ రామ్ బ్రదర్స్ నీలి శ్రీకాంత్

వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 9 (ప్రజా బలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం జై భవాని క్లాత్ నీలి బ్రదర్స్ శ్రీకాంత్ దీపావళి పండగ సంబరాల్లో పాల్గొన్నట్టు తెలిపారు దీపావళి పండుగ సరికొత్త సిరిసంపదలతో నూతన వెలుగులతో మెట్టిని ంటి నుండి పుట్టింటి ఆడబిడ్డలతో సంతోషంగా దీపావళి పండుగ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జై భవాని క్లాత్ నీలి వెంకటరామ్ బ్రదర్స్ శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు



ట్రాఫిక్ రూల్స్ వివరిస్తున్న మద్యం వద్దు ,సుఖ ప్రయాణం ముద్దు ,అని వివరిస్తున్నపోలీసు అధికారులు

సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 9 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: రాయికోడ్ మండల్ రాయికోడ్ పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్ వివరిస్తున్న పోలీసు అధికారులు మద్యం వద్దు సుఖ ప్రయాణం ముద్దు అని చెపుతూ డ్రైవింగ్ లో టూ వీలర్ తప్పనిసరి హెల్మెట్ ధరించాలి ఫోర్ వీలర్ సీట్ బెల్ట్ ధరించుకొని సుఖ ప్రయాణం చేయాలని తెలిపారు అతివేగంగా వాహనాలు నడిపించకూడదని చట్ట విరుద్ధంగా వాహనాలు నడుపుతే చట్టపరమైన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ మరియుసిబ్బంది తెలిపారు



నూతన ఎస్పై హరితకు వైరా ప్రెస్ క్లబ్ శుభాకాంక్షలు



ఖమ్మం జిల్లా బీర్ ప్రజాబలం నవంబర్ 9: కొనిజర్ల నూతన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా డి. హరిత బాధ్యతలు చేపట్టారు. ఈ సం దర్భంగా సోమవారం వైరా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎస్పైను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవబత్తిని సీతారాము లుమాట్లాడుతూ కొనిజర్ల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నూతన ఎస్పై కృషి చేయాలని ఆకాంక్షించారు. పోలీస్ - ప్రెస్ మధ్య సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. నూతన ఎస్పై హరిత మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టపరంగా మండలంలో నేరాల నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షులు ఓర్సు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ షాకీర్, ఉపాధ్యక్షులు వాకదాని శ్రీకాంత్, గొర్ల నరసింహారావు, తుప్పతి రవికుమార్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జీవో 25 సవరించాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్

ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 9:ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్.రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం 13వ.మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల పాలిట మరణ శాసనంగా ఉన్న జీవో 25 ను సవరించకుండా ప్రభుత్వ పాఠ శాలలను బలోపేతం చేయలేమని అందుకు జీవో 25 రద్దు కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు .పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ప్రకటన స్వాగతిస్తూ కేవలం ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు హాజరైతే సరిపోదని ఉపాధ్యాయులు పాఠాలు చెప్పించే పరిస్థితులు పాఠశాలలో కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్థికంగా నిధుల మంజూరు చేస్తూ నిధులను ఖర్చు పెట్టడానికి స్పర్శ్ పేరుతో విధించిన నిబంధనలను చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని అవినీతి జరగటానికి అవకాశం కల్పించిందని ప్రధానోపాధ్యాయులు బిల్లుల కోసం దుకాణాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ప్రభుత్వం కల్పించిందన్నారు.టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బకాయిపడిన నాలుగు డిఏలను, పిఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు.ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు. కన్సాలిడేట్ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్ వీటి పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, గిరిజన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని,సి ఆర్టిలు, కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగుల సర్వీస్ లను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గురుకుల ఉపాధ్యాయులు సమస్యను పరిష్కరించాలని,డీఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12



నెలల వేతనము మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఏన్మూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బి.రామ్ చంద్, ప్రధాన కార్యదర్శిగా మూడ పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, సిహెచ్.శంకర్రావు కోశాధికారిగా బి. నరసింహారావు ఎన్నికైనారు. కార్యక్రమంలో శ్రీదేవి, శంకరరావు, రాఘవరావు,హతిరాం,, భావ్ సింగ్,బి.సింగ్య,లావణ్య, సిందు, సిందుశ్రీ,శేషయ్య,పుల్లయ్య, శ్రీనివాసరాజు,రమేష్,చంద్ర ప్రకాష్, రవికిరణ్, ఇసాక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోయ నగేష్ ఆధ్వర్యం లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

హైద్రాబాద్ నవంబర్ 9;తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బోయ నగేష్ ఆధ్వర్యం లో చంద్రయన్గుట్ట అసెంబ్లీ నియో జకవర్గం, ఫాతిమా ఓల్డ్ ఏజ్ హోమ్ లో జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోమ్ లో ఉంటున్న వృద్ధులతో కేకు కటింగ్ చేయించి, వారికి తినడానికి అవసరమైన పం డ్లు పలాలను అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వెంకటేష్ ముదిరాజు , శ్యామ్ ముదిరాజ్ , ప్రమోద్ రెడ్డి , గణేష్ రాథోడ్ , మధుమోహన్



, నరసింహ గండి స్వామి , మోహన్ రెడ్డి రాము , అశోక్ , భరత్ , అనేక మంది మంది సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

- రోజుకు 600 మందికి సేవలు.. ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సౌకర్యం

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 9: జిల్లా ప్రజలకు ఆధార్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఉప్పల్ మెట్రో స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ పి. సంగీత, ఐఏఎస్ ప్రారంభించారు. ఉప్పల్ మెట్రో స్టేషన్ నాగోల్ వైపు పిల్లర్ నంబర్ సి-870 వద్ద ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ.. నూతన కేంద్రం ద్వారా రోజుకు సుమారు 500 నుంచి 600 మందికి ఆధార్ సంబంధిత సేవలు అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. దీంతో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత వేగంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు ఆన్‌లైన్ ద్వారా ముందస్తు అపాయింట్‌మెంట్ బుకింగ్ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. ప్రజలు వెబ్‌సైట్ ద్వారా ముందుగానే టోకెన్ బుక్ చేసుకుని నిర్దిష్ట సమయానికి కేంద్రానికి రావాలని సూచించారు.నూతన ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని, ఐదు సంవత్సరాలు, 15 సంవత్సరాల



వయస్సులో నిర్వహించే తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ కూడా ఉచితంగానే ఉంటుందని అధికారులు వెల్లడించారు. డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌కు రూ.75, బయోమెట్రిక్ అప్‌డేట్‌కు రూ.125 రుసుము నిర్ణయించినట్లు తెలిపారు. నిర్దిష్ట రుసుములే చెల్లించాలని, అదనపు చార్జీలు వసూలు చేసే మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు.కేంద్రంలో సేవలు పారదర్శకంగా, వేగంగా అందించాలని, ప్రజలు ఎక్కువసేపు వేచి ఉండకుండా ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని సంగీత అధికారులకు సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులతో వచ్చే వారికి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఉదయ్ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ డైరెక్టర్ కె.ఎం. భారతి, డిప్యూటీ డైరెక్టర్ నాయిని శ్రీ రంగనాథ్ రెడ్డి, తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, బి ఎల్ ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, జిల్లా ఆపరేషన్స్ మేనేజర్ సి. కార్తీక్, కేంద్ర మేనేజర్ బి. వెంకన్న తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు.. జిల్లా కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష

రంగారెడ్డి :రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి 6 నెలల జైలు శిక్ష రూ.2 వేల జరిమానా విధించిన హైకోర్టుకోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు నిర్ధారణ60 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశం గడువు దాటినా స్పందించకపోవడంతో కలెక్టర్‌పై చర్యలు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. రూ.2 వేల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశిం చింది. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాస నం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అయితే అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలి పివేసింది.రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని ప్లాట్లను తొలగించాలంటూ బాధితు లు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. వారి వినతిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని



2025 ఆగస్టులో కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది. 60 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.అయితే గడువు ముగిసినా కలెక్ట ర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బాధి తులు 2025 అక్టోబరు 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాతే అధికా రులు స్పందించారు. బాధితులకు నోటీసులు జారీ చేసి, 2026 ఫిబ్రవరి 26న వారి వినతిని తిరస్కరించారు. అనంతరం జులై 8న మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు ఇచ్చారు.కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు స్పందించడం, కోర్టు ఆదేశించిన గడువులోగా నిర్ణయం తీసుకో కపోవడంపై దస్పష్టం చేసింది. అయితే గడువు ముగిసినా కలెక్ట ర్యాసనం తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేసింది. ఉద్దేశ పూర్వకంగానే కలెక్టర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని నిర్ధారించింది. ఐఏఎస్ స్థాయి అధి కారి న్యాయస్థానం ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేస్తూ ఆరు నెలల జైలు శిక్ష విధించింది.

తెలంగాణలో జనగణన-2027 తేదీలు ఖరారు.. జనవరి 25 నుంచి ఇంటింటి సర్వే



హైదరాబాద్, నవంబర్ 11:
రాష్ట్రంలో జనగణన -2027కు తెలంగాణ ప్రభుత్వం తేదీలు ఖరారు చేసింది. అందుకు సంబంధించిన జీఓ ఎంఎస్ నెం.155ను సోమవారం ప్రభుత్వం జారీ చేసింది. జనవరి 25వ తేదీ నుంచి ఇంటింటి జనాభా లెక్కల సేకరణ చేపడతారు. ఫిబ్రవరి 28 వరకు ఈ జనగణన ప్రక్రియ కొనసాగుతోంది. అయితే జనవరి 10 నుంచి 24వ తేదీ వరకు స్వీయ జనగణనకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.ప్రజలే స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ఈ వెసులుబాటు కల్పించింది. ఇక మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు రివిజనల్ రౌండ్ చేపట్టనుంది. 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు ప్రామాణిక తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ గెజిట్‌లో ప్రభుత్వం పున: ప్రచురించింది.

భాగ్యలక్ష్మి అమ్మవారి వెండి నాణేల కోసం పోటెత్తిన భక్తులు



హైదరాబాద్, నవంబరు : భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి ప్రజలు తరలివస్తున్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంలో 7 గంటలకు ఖజానా పంపిణీని ప్రారంభించారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. నాలుగు క్యూ లైన్లు ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి వెండి కాయిన్స్ పంపిణీ చేస్తున్నారు.గుల్జార్ హౌస్ 500 మీటర్ల వరకు భక్తుల క్యూ లైన్స్ కిక్కిరిశాయి. ఈ క్రమంలో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అమ్మవారి కాయిన్ లభిస్తే తమకు సకల శుభాలు, సిరిసంపదలూ కలుగుతాయని భక్తులు నమ్మకంగా భావిస్తారు. ఈ నాణేలను సొంతం చేసుకునేందుకు భారీగా భక్తులు తరలి వస్తున్నారు. మూడు రోజుల పాటు అమ్మవారి ఖజానాను పంపిణీ చేయనున్నారు. ఈ నెల 11వ తేదీ వరకు కాయిన్స్ పంపిణీ కొనసాగనుందని ఆలయ కమిటీ పేర్కొంది.

మలేరియా, డెంగ్యూ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- మల్కాజిగిరి పీహెచ్‌సీని తనిఖీ చేసిన రాష్ట్ర స్థాయి అధికారులు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 9:
మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర స్థాయి అధికారులు సూ చించారు. ఈ మేరకు మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ ఆధ్వర్యంలో ఈ తనిఖీ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో నమోదైన మలేరియా, డెంగ్యూ కేసులు, ప్రయోగశాల రికార్డులు, పరీక్షల వివరాలు, కేసుల నమోదు, తదుపరి పర్యవేక్షణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇంటింటి సర్వేను తనిఖీ చేసి, జ్వర లక్షణాలున్న వారిని గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా, ఇంటింటి సర్వే, దోమల లార్వా నిర్మూలన, కేసుల



పర్యవేక్షణతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ మలేరియా అధికారి డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ బి. నాగరాజు, ఎంటమాలజిస్ట్/కన్సల్టెంట్ మలేరియా అధికారి సైదులు, డిప్యూటీ డైరెక్టర్ విజయ్ కుమార్, వైద్యాధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ వీసీ జానయ్యపై లైంగిక వేధింపులు మహిళా కమిషన్ నోటీసులు జారీ

హైదరాబాద్ :తనను లైంగికంగా వేధించాడని ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్యపై మహిళా ప్రొఫెసర్ చేసిన ఫిర్యాదుపై విచారణ మొదలైంది. ఈ విషయంలో వివరణ ఇచ్చేందుకు ఈ నెల 12న విచారణకు రావాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది.ఫిర్యాదు చేసినా న్యాయం జరగటం లేదుపీజేటీఏయూ వీసీ ప్రొఫెసర్ జానయ్య తనను లైంగికంగా వేధించారని యూనివర్సిటీలో పని చేసి నిజామాబాద్‌కు బదిలీ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ వీసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. వీసీ ఈ సంవత్సరం జనవరి నుంచి తరచూ తనతో అనుచితంగా ప్రవర్తించారని, అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అర్ధరాత్రి ఫోన్స్? చేయడం, ఏకాంతంగా కలవాలని ఒత్తిడి చేశారని తెలిపారు.గత జనవరి 1న పీహెచ్‌డీ



డిప్యుటేషన్ పొడిగింపు అనుమతి కోసం యూనివర్సిటీకి వెళ్తే తనని అసౌకర్యానికి గురిచేశారని, తనకు ఎదురైన పరిస్థితిని యూనివర్సిటీ అధికారులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగటం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి స్వతంత్ర కమిటీతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.తక్షణమే పదవి నుంచి తొలగించాలిఆరోపణల నేపథ్యంలో వీసీ ప్రొఫెసర్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది సంఘాలు రెండురోజులుగా ఆందోళనలు చేపట్టాయి. విశ్వవిద్యాలయంలో మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలంటూ ఇవాళ కూడా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం, నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాధిత మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలని, ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. విచారణ పారదర్శకంగా జరిగేందుకు వైస్ ఛాన్సలర్ జానయ్యను తక్షణమే పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జానయ్యకు కొందరు ఉద్యోగుల మద్దతుమరోవైపు వీసీ అల్దాస్ జానయ్యపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రెండురోజుల క్రితం వర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్, ఎంప్లాయిస్ అసోసియే షన్ సభ్యులు పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి బదిలీ చేశారనే అక్కసుతోనే, వీసీపై ఆరోపణలు చేశారని తెలిపారు.

పోచారంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై పోలీసుల దాడి.. వ్యాపారి అరెస్ట్



హైదరాబాద్, నవంబర్ 09: నగరంలో కల్తీ పాలు సరఫరా చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలం పోచారంలోని పాల తయారీ కేంద్రంపై సోమవారం అధికారులతో కలిసి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భ ంగా భారీగా కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పాల వ్యాపారిని అరెస్ట్ చేశారు. పాల తయారీ కేంద్రంలోని యంత్రాలను సీజ్ చేశారు.పాల వ్యాపారిని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను వినియోగించి.. ఈ కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు తమ విచారణలో పాల వ్యాపారి వెల్లడించారని పోలీసులు తెలిపారు. ఈ కల్తీ పాలను హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడని పోలీసులు చెప్పారు.

హైదరాబాద్ విద్యార్థి ఆత్మహత్య కేసులో కీలక మలుపు.



హైదరాబాద్, నవంబర్ 9: నగరంలోని ఎస్ఆర్ నగర్‌కు చెందిన ఓ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి ఆత్మహత్య కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. తాను చేసిన తప్పును అంగీకరించినప్పటికీ.. ప్రిన్సిపల్, లెక్చరర్ వేధిస్తున్నారని మనస్తాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు తోటి విద్యార్థులు, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు ప్రిన్సిపల్, లెక్చరర్లను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే..కుటుంబసభ్యులు, తోటి విద్యార్థుల కథనం ప్రకారం.. భాను ప్రసాద్ రెడ్డి అనే యువకుడు.. హైదరాబాద్‌లోని ఓ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజ్‌లో కోర్సు తీసుకుంటున్నారు. కాగా.. భాను ప్రసాద్ సరదాగా.. ఓ మహిళా లెక్చరర్ ఫొటోను ఏఐని వినియోగించి మార్ఫింగ్ చేశారు. ఇది తెలుసుకున్న ఆ లెక్చరర్ విద్యార్థి నుంచి ఫోన్ స్వాధీనం చేసుకుని.. ప్రిన్సిపల్ చంద్రమోహన్‌కు అందజేశారు. దీంతో పశ్చాత్తాపం చెందిన భానుప్రసాద్.. తన తప్పును అంగీకరించి మహిళా లెక్చరర్, ప్రిన్సిపల్‌ను క్షమాపణ కోరారు. అయినా సరే.. ప్రిన్సిపల్ చంద్రమోహన్, మరో లెక్చరర్ భాస్కర్.. ఫోన్ తిరిగి ఇవ్వకుండా వారం రోజులుగా అట్టిపెట్టుకోవడం, దూషిస్తుండడంతో తీవ్ర మనస్తాపానికి గురైన భాను ప్రసాద్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారని తోటి విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రిన్సిపల్, లెక్చరర్‌ను అరెస్ట్ చేసి.. కోర్టులో హాజరుపరచగా.. జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

భర్త చనిపోతే భార్యకు పింఛను - దివ్యాంగ, గీత, డయాలసిస్ మొదలైన బాధితులకు భారీ ఊరట!

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం ఆసరా పింఛన్ల బదిలీ ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పును తీసుకొచ్చింది. పింఛను పొందుతున్న వ్యక్తి మరణిస్తే, ఆ పింఛనును వారి జీవిత భాగస్వామి పేరుకు మార్చే ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో పింఛను పొందుతున్న భర్త మరణిస్తే ఆయన భార్యకు వితంతు పింఛను రావడానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. కార్యాలయాల చుట్టూ తిరగడం, అధికారుల పరిశీలన వంటి కారణాల వల్ల నెలల సమయం పట్టేది.ఇక నుంచి ఆ సమస్య లేకుండా ఆదేశాలు జారీచేసింది. ఇప్పటివరకు వృద్ధాప్య పింఛను పొందుతున్న భర్త మరణించిన సందర్భంలో అతని భార్యకు మాత్రమే పింఛను మంజూరు పొందే నిబంధన ఉండేది. దీనిని దివ్యాంగులు, గీత, చేనేత



కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా పింఛనుదారులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దివ్యాంగ, గీత, చేనేత, ఇతర వర్గాలలో పింఛను పొందుతూ తమ భర్తలను కోల్పోయిన మహిళలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి మద్దతుగా తక్షణ పింఛను సహాయం అందించాలని కోరుతూ సెర్ప్? సీఈఓ దివ్యా దేవరాజన్ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిని తక్షణమే ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.భర్త మృతి చెందిన తర్వాత భార్యకు పింఛనుదివ్యాంగ, గీత, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా వర్గాల కింద మరణించిన పింఛనుదారుడి భార్య వయస్సు 57 సంవత్సరాల కంటే తక్కువగా ఉంటే, వితంతు పింఛను ఇవ్వడం జరుగుతుంది. ఆమెకు 57 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉంటే వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తారు.ఇ, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ, మరణించిన పింఛనుదారుని ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు సమర్పించాలి. సంబంధిత అధికారులు పత్రాలను పరిశీలిస్తారు. చేయూత పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి, అర్హతను నిర్ధరిస్తారు. ఆ తర్వాత పింఛను మంజూరు చేస్తారు.

ఉమ్మడి కృష్ణా, గుంటూరులో కూటమి ఆధిపత్యం - వైఎస్సార్‌సీపీకి షాక్

అమరావతి :ప్రాదేశిక ఎన్నికల్లో కూటమి కుమ్మేసింది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనూ ఆ పార్టీల అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యధిక స్థానాలను గెలుచుకొని ప్రత్యర్థి పార్టీ గుండెల్లో గుబులు రేకెత్తించారు.మొదటి నుంచి పూర్తి ఆధిపత్యం : రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన కృష్ణా జిల్లాలో కూటమి కుమ్మేసింది. ప్రాదేశిక ఎన్నికల్లో మొదటి నుంచి పూర్తి ఆధిపత్యం కనబరిచింది. జిల్లాలో మొత్తం 26 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా 24 స్థానాల్లో జయ కేతనం ఎగురవేసింది. టీడీపీ 19స్థానాల్లో విజయం సాధించగా జనసేన 4, బీజేపీ ఒక స్థానంలో సత్తా చాటాయి. ప్రతిపక్ష వైఎస్సార్సీపీ ఒక్క స్థానానికే పరిమితమైంది. గన్నవరంలో మాత్రమే గెలిచింది. మొవ్వలో ఇతరులు విజయం సాధించారు. అవనిగడ్డలో కూటమి అభ్యర్థి వికుర్తి జయలక్ష్మి 10 వేల 996 ఓట్ల అత్యధిక మెజార్టీతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. అత్యల్పంగా గన్నవరం



జడ్పీటీసీ వైఎస్సార్సీపీ అభ్యర్థి అనగాని రవి 64 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
సత్తాచాటిన కూటమి అభ్యర్థులు : ఇక ఎంపీటీసీ ఫలితాల్లో కూటమి అభ్యర్థులే సత్తాచాటారు. జిల్లాలో మొత్తం 352 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 9 ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో టీడీపీ 6, జనసేన 3 చోట్ల విజయం సాధించాయి. మిగిలిన 343 స్థానాలకు ఎన్నికలు జరగ్గా అత్యధికంగా టీడీపీ 202 స్థానాల్లో విజయకేతనం ఎగరేసింది. ఇక జనసేన అభ్యర్థులు 64, భాజపా 4స్థానాల్లో గెలుపొందారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులు 62 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకున్నారు. ఇతరులు 10స్థానాల్లో విజయం సాధించారు.కూటమి ప్రభంజనం : గుంటూరు జిల్లాలో కూటమి ప్రభంజనం కొనసాగింది. జిల్లా జడ్పీ పీఠం టీడీపీ పరమైంది. మొత్తం 13 జెడ్పీటీసీల్లో 11చోట్ల కూటమి అభ్యర్థులు గెలుపొందారు. టీడీపీకి చెందిన 9 మంది అభ్యర్థులు విజయం సాధించారు. జనసేన 2, వైఎస్సార్సీపీ 2 స్థానాల్లో విజయం సాధించాయి. చైర్ పర్సన్ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వు కావడం జిల్లాలోని 2 ఎస్సీ మహిళా రిజర్వ్ సీట్లలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందటంతో ఆ పార్టీ వారికే పదవి దక్కనుంది.గుంటూరు జిల్లాలో స్పష్టమైన ఆధిక్యం : ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కూటమి ప్రభంజనం సృష్టించింది. 200 ఎంపీటీసీలకు గాను 7 ముందుగానే ఏకగ్రీవ మయ్యాయి. ఎన్నికలు జరిగిన 193 స్థానాల్లో 122చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. జనసేన అభ్యర్థులు 34 స్థానాల్లో వైఎస్సార్సీపీ 31, స్వతంత్రులు 5, బీజేపీ 1 చోట విజయం సాధించారు. ఏకగ్రీవాలతో కలిసి మొత్తంగా కూటమి 164 ఎంపీటీసీ స్థానాలు కూటమి వశమయ్యాయి. స్వతంత్రుల్లో ముగ్గురు టీడీపీ, ఇద్దరు జనసేన రెబల్స్ కావటంతో వారు కూడా ఆయా మండలాల్లో కూటమిలో చేరే అవకాశముంది. మొత్తంగా కూటమి గుంటూరు జిల్లాలో స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. కూటమి క్లీన్ స్వీప్ : మార్కాపురం జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. మట్టుత్తం 21 జడ్పీటీసీ స్థానాలుండగా అన్నింటిలోనూ విజయం సాధించారు. టీడీపీ అభ్యర్థులు 17 స్థానాల్లో , జనసేన 3, బీజేపీ 1 స్థానంలో గెలుపొందింది. ఇక ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అత్యధిక స్థానాలు గెలుచుకుంది. 57 స్థానాల్లో టీడీపీ 41, జనసేన 2, వైఎస్సార్సీపీ 14 స్థానాల్లో గెలుపొందాయి.

వైసీపీ పోటీలో ఉన్నా ప్రజలు తిరస్కరించారు.. కూటమికి భారీ విజయం: ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ, నవంబర్ 9:
స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కృతజ్ఞతలు తెలిపారు. (సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ నాయకత్వంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. కూటమి పార్టీల సమన్వయంతోనే ఘన విజయం సాధ్యమైందని తెలిపారు. విజయవాడ, ఎన్టీఆర్ జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయని. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని వివరించారు.నాలుగు ఓట్ల తేడాతో ఒక ఎంపీటీసీ స్థానాన్ని కోల్పోయామని.. మరో స్థానంలో కేవలం ఎనిమిది ఓట్ల తేడాతో ఓటమి చెందామని ఎంపీ చెప్పుకొచ్చారు. స్వల్ప తేడాతో ఓడినా ప్రజల తీర్పును గౌరవించామన్నారు. గెలిచిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ప్రజలకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి గెలిచిందని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ ఎన్టీఆర్ జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కృష్ణా జిల్లా జడ్పీ చైర్మన్ ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో ఆ పదవి తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని చిన్ని అన్నారు. గతంలో టీడీపీ ఎన్నికలను బహిష్కరిస్తే, ఈసారి వైసీపీ పోటీలో ఉన్నా ప్రజలు వారిని తిరస్కరించి కూటమికి భారీ విజయం అందించారని తెలిపారు. ఫ్యాక్షన్ రాజకీయాలు, అరాచకశక్తుల వల్లే పల్నాడు, రాయలసీమల్లో ఎన్నికల సందర్భంగా అల్లర్లు జరిగాయన్నారు. పల్నాడు, రాయలసీమ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు



నెల్లూరు, నవంబరు 9:
స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపో తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మకూరు ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన విజయాన్నికూటమికి అందించారని వ్యాఖ్యానించారు. (సోమవారం) నెల్లూరులో మంత్రి ఆనం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండున్నరేళ్లలో గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమం, అభివృద్ధి పనులు తమ హయాంలో జరిగాయని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే, ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ కూటమి పార్టీలకు మెజార్టీ పెరిగిందని చెప్పుకొచ్చారు.మేకపాటి సొంతూరు లోనూ టీడీపీ విజయంమేకపాటి సొంతూరు లోనూ టీడీపీ విజయం సాధించిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రస్తావించారు. దానిని బట్టి ఎంత ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయో అర్థమవుతోందని అన్నారు. రాజకీయాల్లోకి కార్పొరేట్ శక్తులు వచ్చాయిని చెప్పారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పుడు బాధపడలేదని, ప్రజానిర్ణయాన్ని గౌరవంగా స్వీకరించామని తెలిపారు. వైసీపీ నేతలకు ప్రజాస్వామ్య వ్యవస్థపై గౌరవం లేదని మండిపడ్డారు. జగన్ హయాంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి తమపై, అధికారులపై, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి ముందు వైసీపీ నేతలు తెలుసుకోవాలని హితవు

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ఘన విజయం అభివృద్ధికే పట్టం కట్టిన ప్రజలు

అమరావతి :కూటమి ప్రజారంజక పాలనకు స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిదర్శనమని ప్రజాప్రతినిధులు అన్నారు. రెండున్నరేళ్ల కూటమి పాలనను మెచ్చిన ప్రజలు సామాన్యులను సైతం తిరుగులేని మెజారిటీతో గెలిపించారని సంతోషం వ్యక్తం చేశారు. గెలిచిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు.విజయోత్సవ ర్యాలీలో మంత్రి సవిత : ప్రాదేశిక ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాల్లో మునిగిపోయారు. సత్య సాయి జిల్లా పెనుకొండలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులతో కలిసి మంత్రి సవిత విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ కూడలిలో తారక రామారావు విగ్రహానికి, ట్యాంక్స్ సర్కిల్లో పరిటాల రవి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఫలితాలు కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పని మంత్రి సవిత సంతోషం వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ఘన విజయం అభివృద్ధికే పట్టం కట్టిన ప్రజలు : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. ప్రాదేశిక ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను ఎమ్మెల్యే అభినందించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్న కూటమికి ప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. కోవూరు నియోజకవర్గంలో 5 జడ్పీటీసీ, 70 ఎంపీటీసీ స్థానాలను గెలిచి సత్తా చాటామన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో కూటమి అఖండ విజయంపై



ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు. చైర్ పర్సన్ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వు కావడం జిల్లాలోని 2 ఎస్సీ మహిళా రిజర్వ్ సీట్లలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందటంతో ఆ పార్టీ వారికే పదవి దక్కనుంది.గుంటూరు జిల్లాలో స్పష్టమైన ఆధిక్యం : ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కూటమి ప్రభంజనం సృష్టించింది. 200 ఎంపీటీసీలకు గాను 7 ముందుగానే ఏకగ్రీవ మయ్యాయి. ఎన్నికలు జరిగిన 193 స్థానాల్లో 122చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. జనసేన అభ్యర్థులు 34 స్థానాల్లో వైఎస్సార్సీపీ 31, స్వతంత్రులు 5, బీజేపీ 1 చోట విజయం సాధించారు. ఏకగ్రీవాలతో కలిసి మొత్తంగా కూటమి 164 ఎంపీటీసీ స్థానాలు కూటమి వశమయ్యాయి. స్వతంత్రుల్లో ముగ్గురు టీడీపీ, ఇద్దరు జనసేన రెబల్స్ కావటంతో వారు కూడా ఆయా మండలాల్లో కూటమిలో చేరే అవకాశముంది. ఈ గెలుపు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తదని అన్నారు.కూటమి అభ్యర్థుల ఘన విజయం : పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయంపై కోనసీమ జిల్లా పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. గెలిచిన ఎంపీటీసీ , జడ్పీటీసీ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల జడ్పీటీసీగా గెలుపొందిన కందుల రామిరెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఓట్లేసిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నా రు. కూటమి నాయకలు, కార్యకర్తలతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు.నగరమైనా, పట్టణమైనా, పల్లెలైనా ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికే జై కొట్టారు. ఓటమి లేని కూటమి జైత్రయాత్ర జనం మనపై పెట్టుకున్న నమ్మకం, మనకు అప్పగించిన బాధ్యత అని ప్రజా ప్రతినిధులు అన్నారు.

ఏపీలో మూడు చోట్ల భారీ అగ్నిప్రమాదాలు.. ఘటనలపై సీఎం చంద్రబాబు ఆరా

అమరావతి, నవంబర్ 9: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదాలు సంభవించాయి. రాజాం, గన్నవరం, తిరువూరులో జరిగిన ప్రమాదాల్లో షాపులు దగ్ధమవడంతో పాటు భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. ఈ మూడు ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విజయనగరం జిల్లా రాజాంలోని ఓ ఆటోమొబైల్ షోరూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో భారీఎత్తున ఆస్తినష్టం జరిగింది. దీపావళి టపాసులు ప్రమాదవశాత్తు షోరూమ్‌పై పడి మంటలు అంటుకోవటంతో షోరూమ్ దగ్ధమైంది. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం చోటు చేసుకుంది. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేసినట్టు ముఖ్యమంత్రికి అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు తెలియజేశారు.కృష్ణా జిల్లా గన్నవరంలో బాణసంచా



కాలుస్తుండగా నిప్పు రవ్వలు ఎగిరిపడి ఓ ఫర్నిచర్ దుకాణానికి మంటలు అంటుకున్నాయి. తిరువూరులోని మరో దుకాణంలోనూ షార్ట్ సర్క్యూట్ జరిగి షాపు దగ్ధమైంది. మంటల కారణంగా ఆస్తినష్టం జరగటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మూడు ఘటనలపై ఆరా తీసి జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.అగ్నిప్రమాదాలపై హోంమంత్రి అనితఏపీలోని మూడు ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాలపై హోంమంత్రి వంగలపూడి అనిత కూడా ఆరా తీశారు. విజయనగరం జిల్లా రాజాంలో ఆటోమొబైల్ షోరూమ్ అగ్నిప్రమాదం సంభవించగా.. కృష్ణా జిల్లా గన్నవరంలో బాణసంచా నిప్పురవ్వలతో ఫర్నిచర్ దుకాణంలో మంటలు చెలరేగాయి. తిరువూరులో షార్ట్ సర్క్యూట్‌తో మరో దుకాణం దగ్ధమైంది. ఈ మూడు అగ్నిప్రమాదాల వివరాలను హోంమంత్రి.. అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు అనిత సూచనలు చేశారు.

ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా జరిగాయనడం విడ్డూరం: మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు



అమరావతి, నవంబర్ 9:
ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల తీరుపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా (ఫ్రీ అండ్ ఫెయిర్) నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఆక్షేపించా రు."స్థానిక సంస్థల ఎన్నికలను ఫ్రీ అండ్ ఫెయిర్ గా నిర్వహించామని సీఎం చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉంది. అసలు ఇలాంటి ఎన్నికలు గతంలో చూడలేదు. భవిష్యత్‌లో కూడా చూడము. చంద్రబాబు ఓ మాఫియా డాన్ మాదిరిగా వ్యవహరించి ఎన్నికలను నిర్వహించి.. ఇప్పుడు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా ఎన్నికలు నిర్వహించామని చెప్పడం సిగ్గుచేటు" అని సుధాకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలను ప్రత్యేకంగా టార్గెట్ చేసి మరీ అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

లోకేశ్ ఆదేశాలతోనే వైసీపీ నేతలపై తప్పుడు కేసులు: అంబటి రాంబాబు


అమరావతి, నవంబర్ 9:



కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... ఇందులో భాగంగానే వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గుంటూరు జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తలశిల రఘు రాం, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డైమండ్ బాబు ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.ప్రశాంతంగా ఉండే గుంటూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం దుష్ట సంప్రదాయాలకు తెరతీసిందని అంబటి విమర్శించారు. "ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బస్సులో నుంచి వెంగళాయపాలెం బ్యాలెట్ బాక్స్‌ను కిందకు ఎందుకు దించారు? ఓ చిన్న ఘటనను అడ్డంపెట్టుకుని కేసు నమోదు చేయడం అత్యంత దుర్మార్గం. ఎలాగైనా సరే అప్పిరెడ్డిని జైల్లో పెట్టాలనే ఉద్దేశంతో లోకేశ్, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కుట్ర పన్నారు" అని అంబటి ఆరోపించారు.

అభివృద్ధికి దక్కిన ఆమోదం ఈ విజయం - అందరికీ కృతజ్ఞతలు

అమరావతి, నవంబర్ 9:స్థానిక ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీని మరింతగా తిరస్కరించి కూటమికి ఘన విజయాన్ని అందించారని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పట్టణాలు, పల్లెలు, అన్ని వర్గాల్లోనూ కూటమికి ఒకే తరహా మద్దతు లభించిందని తెలిపారు. ప్రశాంతంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించారని చెప్పారు. కూటమి అభ్యర్థులను గెలిపించిన రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు అన్నారు. రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదమే ఈ ఫలితాలని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల కంటే కూటమికి ప్రజాదరణ పెరిగిందని వివరించారు.కేడర్ బేస్ పార్టీ టీడీపీ అని, సేవా భావమే తమ రాజకీయ విధానమని చంద్రబాబు తేల్చిచెప్పారు. రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ



కూటమిగా పని చేశామని, అన్ని జిల్లాల్లోనూ ప్రజలు కూటమి వైపే మొగ్గు చూపారని తెలిపారు. అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, పల్నాడు, పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాల్లో వైఎస్సార్సీపీకి ప్రజా మద్దతు లభించలేదని వివరించారు. రెండున్నరేళ్లుగా రాష్ట్ర అభివృద్ధి, సుపరిపాలన కోసం కృషి చేశామని, విధ్వంస పాలన నుంచి రాష్ట్రాన్ని పునరుద్ధరించేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించామని గుర్తు చేశారు.కూటమికి ప్రజాదరణ మరింత పెరిగింది : స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజాదరణ మరింత పెరిగిందని ఓట్ల శాతం స్పష్టం చేస్తోందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు తెలిపారు. పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కలిపి కూటమి 58.9 శాతం ఓట్లు సాధించిందని వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వచ్చిన 55.3 శాతం ఓట్లతో పోలిస్తే ఆదరణ పెరిగిందని వివరించారు. స్థానిక ఎన్నికల్లో కూటమికి, వైఎస్సార్సీపీకి మధ్య ఓట్ల శాతంలో 25.34 శాతం వ్యత్యాసం ఉందన్నారు. పట్టణాల్లో ఎన్డీఏకు 59.9 శాతం, వైఎస్సార్సీపీకి 34.3 శాతం ఓట్లు వచ్చాయని, కూటమి స్ట్రైక్ రేట్ 94 శాతంగా ఉందని వివరించారు.జడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ 57.6 శాతం, వైఎస్సార్సీపీ 39.7 శాతం ఓట్లు సాధించాయని, కూటమి స్ట్రైక్ రేట్ 87.5 శాతంగా నమోదైందని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టణాల్లో కూటమి, వైఎస్సార్సీపీ మధ్య ఓట్ల శాతం వ్యత్యాసం 25.60 శాతం కాగా గ్రామీణ ప్రాంతాల్లో 17.9 శాతంగా ఉందన్నారు. మొత్తం 9,818 ఎంపీటీసీ స్థానాలకు గానూ కూటమి 7,803 స్థానాలను గెలుచుకుందని, రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మండల అధ్యక్ష స్థానాలను దక్కించుకుందని వెల్లడించారు.ఆ జిల్లాల్లో వైఎస్సార్సీపీ ఖాతా తెరవలేదు : పట్టణాల్లో ఎన్డీఏకు 65.7 శాతం, వైఎస్సార్సీపీకి 27.42 శాతం పోస్టల్ బ్యాలెట్లు రాగా, పరిషత్ ఎన్నికల్లో కూటమికి 62.83 శాతం, వైఎస్సార్సీపీకి 31.46 శాతం వచ్చాయని వివరించారు. మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గానూ కూటమి 575 స్థానాలను గెలుచుకుందని, 28 జిల్లాలకు 27 జిల్లాల్లో ఆధిక్యత సాధించిందని చంద్రబాబు తెలిపారు. వైఎస్సార్సీపీ కూటమి కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకుందని, ఏడు జిల్లాల్లో వైఎస్సార్సీపీకి ఒక్క జడ్పీటీసీ స్థానం కూడా దక్కలేదని వివరించారు. అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, మార్కాపురం, పల్నాడు, పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాల్లో వైఎస్సార్సీపీ ఖాతా తెరవలేదని వెల్లడించారు.

శివకేశవుల ఆరాధన సహా- నెలంతా పండుగలే ఉండే కార్తిక మాసం విశేషాలు ఇవే!





తెలుగు సంవత్సరాలలో ఎనిమిదో మాసమైన కార్తిక మాసం అత్యంత పవిత్రమైన మాసం. శివకేశవుల ఆరాధనకు విశిష్టమైన ఈ మాసంలో శివునికి రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, విష్ణుమూర్తికి తులసి పూజలు, దీపారాధనలు చేయడం వల్ల విశేష పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. నవంబర్ 10, మంగళవారం నుంచి కార్తిక మాసం ప్రారంభం కానున్న సందర్భంగా కార్తిక మాసం విశిష్టత గురించి, ఈ మాసంలో ప్రధాన విశేషాల గురించి తెలుసుకుందాం.

పరమ పవిత్రం కార్తికం

స్నాన, దాన, జపాలు, ఉపవాస ప్రతాలు, దీపారాధనలు, వనభోజనాలు వంటి సత్కర్మల ద్వారా జన్మాంతర పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం కార్తిక మాసం. చాంద్రమానం ప్రకారం ఎనిమిదో మాసమైన కార్తిక మాసంలో పౌర్ణమి నాడు పూర్ణ చంద్రుడు కృత్తికా నక్షత్రంలో సంచరించడం మాసానికి కార్తిక మాసమని పేరు వచ్చింది.

పురాణోక్తి

కార్తిక మాసానికి సమానమైన మాసం లేదు, గంగతో సమానమైన తీర్థం లేదు, శ్రీ మహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు, వేదంతో సమానమైన గ్రంథం లేదని స్కంద పురాణంలో కార్తిక మాస మహత్యాన్ని వివరించి ఉంది.

హరిహరాదులకు ప్రీతికరం – కార్తికం

భారతీయ సనాతన సంప్రదాయంలో కార్తిక మాసం వచ్చిందంటే చాలు ఇటు శివ భక్తులకు, అటు శ్రీ వైష్ణవ సంప్రదాయం పాటించేవారికి నెలంతా పండుగే! హరిహరాదులకు ప్రీతికరమైన ఈ మాసంలో భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇటు బిల్వార్చనలు, శివాభిషేకాలతో పరవశించే శివ భక్తులు, అటు విష్ణు సహస్రనామ పారాయణలతో, తులసి పూజలతో, ఏకాదశి ద్వాదశి ప్రతాలతో తరించే విష్ణు భక్తులు! ఈ మాసం పవిత్రత గురించి ఎంత చెప్పిన తక్కువే!

ఎన్నో పండుగలు – మరెన్నో విశేషాలు

కార్తిక మాసంలో శుద్ధ పాడ్యమి నుంచి అమావాస్య వరకు ప్రతి రోజు పండుగే! ప్రతి తిథి విశేషమైనదే! ఆ వివరాలేంటో చూద్దాం.

బలి పాడ్యమి

కార్తిక శుద్ధ పాడ్యమిని బలి పాడ్యమిగా జరుపుకుంటాం. ఈ రోజు శ్రీ మహావిష్ణువు వామనావతారాన్ని స్మరించుకుంటూ, బలి చక్రవర్తిని పూజించడం సంప్రదాయం.

భగినీ హస్త భోజనం

కార్తిక శుద్ధ విదియను యమద్వితీయగా జరుపుకుంటాం, ఈ రోజున భగినీ హస్త భోజనం పేరిట సోదరులు తమ సోదరి ఇంటికి వెళ్లి ఆమె ఆతిథ్యాన్ని స్వీకరిస్తారు. యమధర్మరాజు కూడా ఈ రోజు తన సోదరి యమున ఇంటికి వెళ్లి ఆమె చేతి భోజనం చేస్తారంట!

నాగుల చవితి

కార్తిక శుద్ధ చవితి రోజును నాగుల చవితిగా జరుపుకుంటాం. ఈ రోజున భక్తులు ఉపవాసం ఉండి నాగుల పుట్టలో పాలు పోసి, చిమ్మిలి, చలిమిడి నైవేద్యంగా సమర్పిస్తారు. ప్రకృతి ఆరాధనలో భాగంగా సమస్త ప్రాణులను దైవస్వరూపాలుగాఆరాధించడమనే ధర్మసూత్రం ఇందులో ఇమిడి ఉంది.

కోటి సోమవారం

కార్తిక మాసంలో శుద్ధ సప్తమి, శ్రవణా నక్షత్రం కలిసి వచ్చిన రోజును కోటి సోమవారంగా వ్యవహరిస్తారు. ఈ ఒక్కరోజు చేసే ఉపవాసం కోటి కార్తిక సోమవారాల ఉపవాసంతో సమానమని పురాణాలు చెబుతున్నాయి. సాధారణంగా కోటి సోమవారం సోమవారం రోజే రావాలని లేదు కానీ విశేషించి ఈసారి కోటి సోమవారం, కార్తిక సోమవారం కలిసి రావడం మరింత శుభకరమని పండితులు చెబుతున్నారు.

ఉత్థాన ఏకాదశి

ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజు యోగనిద్రలోకి ప్రవేశించే శ్రీ మహావిష్ణువు ఉత్థాన ఏకాదశి రోజు నిద్ర నుంచి మేల్కొంటాడంట! ఈ రోజు ఉపవాస దీక్షలు చేపట్టి శ్రీ మహావిష్ణువును విశేషంగా ఆరాధిస్తారు.

కైశిక ద్వాదశి – తులసి కళ్యాణం


కైశిక ద్వాదశి శ్రీ మహావిష్ణువు ఆరాధనకు విశేషమైన రోజు. ఈ రోజు తులసి, ఉసిరిక చెట్లను లక్ష్మీనారాయణుల స్వరూపాలుగా భావించి కల్యాణం చేయడం విశిష్టమైన సంప్రదాయం.

కార్తిక పౌర్ణమి

కార్తిక పౌర్ణమి రోజున శివకేశవుల ఆరాధన, జ్వాలాతోరణం, లక్షదీపోత్సవం విశేషంగా నిర్వహిస్తారు. ఈ రోజు ఉపవాసదీక్షలతో శివకేశవులను ఆరాధిస్తే మోక్షం కలుగుతుందని విశ్వాసం. కార్తిక మాసం బహుళ పక్షంలో కూడా ప్రతి రోజు విశేషమైనదే! మాసం చివరి రోజు వచ్చే అమావాస్య మరుసటి రోజును పోలిస్వర్గారోహణగా, పోలి పాడ్యమిగా జరుపుకోవడం సంప్రదాయం. ఇన్ని విశేషాలున్న పవిత్ర కార్తిక మాసంలో మనం కూడా శివకేశవులను ఆరాధించి మోక్షాన్ని పొందుదాం.ఓం నమఃశివాయ! ఓం శ్రీ కార్తిక దామోదరాయ నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ

ఆలయంలో నవగ్రహాలను ఎందుకు పూజించాలి? ఏ గ్రహానికి ఏ ఫలం లభిస్తుందో తెలుసా?





మన ఇష్టదైవాన్ని కళ్లారా దర్శించుకుని, మనసారా పూజించుకుని, మన మనసులోని కోరికలు స్వామికి విన్నవించుకోవడానికే మనం ఆలయాలకు వెళ్తుంటాం. సాధారణంగా ప్రతి శివాలయంలో నవగ్రహాల మండపం కనిపిస్తుంది. మూలవిరాట్టును దర్శించిన తర్వాత నవగ్రహాలను కూడా పూజించడం సర్వ సాధారణం. అయితే ఆలయ ప్రాంగణంలో ఉన్న నవగ్రహాలను ఎందుకు పూజించాలి? ల ఆరాధన వెనుక అంతరార్థం ఏమిటి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

నవగ్రహం అంటే?

గ్రహం అంటే గ్రహించేది అని అర్థం. సూర్యుడు ఒక నక్షత్రం! చంద్రుడు ఓ ఉపగ్రహం, రాహుకేతువులు ఛాయాగ్రహాలు. ఇది అందరికీ తెలిసిందే! అయినప్పటికీ వీటితోపాటు మరో ఐదు గ్రహాలను కలిపి నవగ్రహాలుగా చేయడం వెనుక ఓ పరమార్థం ఉంది.

తొమ్మిది పూర్ణసంఖ్య!

జ్యోతిష శాస్త్రం, సంఖ్యా శాస్త్రాన్ని అనుసరించి తొమ్మిది పూర్ణసంఖ్యగా పేర్కొంటారు. సంఖ్యల్లో తొమ్మిది చివరి సంఖ్య. తొమ్మిది తరువాత ఒకటి పక్కన సున్నా చేరిస్తేనే పది అవుతుంది అంతేకాని కొత్తగా మరో సంఖ్య ఏమీ రాదు. అలాగే తొమ్మిదిని ఏ సంఖ్యతో గుణించిన తొమ్మిదే వస్తుంది. ఇది సంఖ్యాశాస్త్రంలో ఓ అద్భుతం. మానవ శరీరంలో ప్రధానంగా ఉండేవి నవరంధ్రాలు. వీటి ద్వారానే జీవన క్రియ మొత్తం సాగుతుంది. అందుకే తొమ్మిది సంఖ్యను పరిపూర్ణమైన సంఖ్య అంటారు.

నవగ్రహ ఆరాధన తప్పనిసరి

ఇక నవగ్రహాల విషయానికి వస్తే, నవగ్రహాలకు అధిపతి సూర్యుడు. ఈ నవగ్రహాలు మన జీవితంపై అసాధారణమైన ప్రభావాన్ని చూపుతాయి. ఈ ప్రభావం కారణంగానే శుభ అశుభ ఫలితాలు ఏర్పడుతాయని జ్యోతిష శాస్త్ర పండితులు చెబుతారు. మన నిత్యజీవితంలో అశుభ ఫలితాలు తొలగి, శుభ ఫలితాలు పొందాలంటే నవగ్రహాలను తప్పకుండా ఆరాధించాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా నవగ్రహాల్లో ఏ గ్రహం మానవునికి ఎలాంటి ఫలితాన్ని అందిస్తాయో చూద్దాం.

సూర్యుడుసూర్యుడు గ్రహాధిపతి. నవగ్రహాలకు రాజు వంటివాడు. ఆదివారం సూర్యునికి ప్రీతికరమైన వారం. అసలు ప్రతి రోజూ క్రమం తప్పకుండా సూర్యుని ఆరాధిస్తే, ఆ సూర్య భగవానుడు మానవాళికి శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడు. చంద్రుడు జ్యోతిష శాస్త్రం ప్రకారం చంద్రుని మనఃకారకుడని అంటారు. అంటే చంద్రుడు మనో విచారాన్ని తొలగించి మానసిక సంతోషాన్ని కలుగజేస్తాడని అంటారు. సోమవారానికి అధిపతి చంద్రుడు. ప్రతిరోజూ చంద్రుని ఆరాధిస్తే మానసిక ఉద్వేగాలను నియంత్రించి, మానసిక ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాడు. బంధాలను దృఢంగా మారుస్తాడు. కి శక్తిని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడు. చంద్రుడుజ్యోతిష శాస్త్రం ప్రకారం చంద్రుని మనఃకారకుడని అంటారు. అంటే చంద్రుడు మనో విచారాన్ని తొలగించికుజుడుకుజుడు మంగళ కారకుడు. మంగళవారానికి అధిపతి కుజుడు. వివాహయోగం కలగాలన్నా, సంతానప్రాప్తి కలగాలన్నా కుజ గ్రహ అనుకూలత ముఖ్యం. ప్రతిరోజూ కుజుని ఆరాధించే వారికి కుజుడు మనోధైర్యాన్ని, సమస్యలను అధిగమించే శక్తిని ప్రసాదిస్తాడు.బుధుడుబుధుడు బుద్ధికారకుడు. బుధునికి ప్రీతికరమైన వారం బుధవారం. ప్రతిరోజూ బుధుని ఆరాధిస్తే మంచి విద్య, జ్ఞానం, విజ్ఞానం లభిస్తాయని, ఆలోచనలో పరిణితి ఏర్పడుతుందని విశ్వాసం.

గురుడుబృహస్పతిగా పిలుచుకునే గురు గ్రహం అత్యంత శుభ గ్రహం. గురువారానికి అధిపతి గురుడు. ఒక్క గురుగ్రహం అనుకూలత ఉంటే చాలు తక్కిన గ్రహాల అనుకూలత లేకపోయినా విశేషమైన శుభ ఫలితాలు పొందవచ్చు. ప్రతిరోజూ గురుని ఆరాధించడం వల్ల జీవితంలో అభివృద్ధి, ఆధ్యాత్మిక జ్ఞానం వృద్ధి చెందుతాయి.శుక్రుడునవగ్రహాల్లో శుక్రుడు శుభ గ్రహం. శుక్రవారానికి అధిపతి శుక్రుడు. ప్రతి రోజు శుక్రుని ఆరాధిస్తే ప్రేమ, విలాసాలు, భోగభాగ్యాలు, అందం, ఆనందం ఇలా జీవితానికి కావాల్సినవన్నీ అందిస్తాడు.

శని భగవానుడుశని పేరు చెబితేనే చాలు భయపడి పోవడం సహజం. నిజానికి శని న్యాయదేవత! మనం చేసిన పాపపుణ్యాలను తగిన ఫలితాలను అందించేవాడు శని భగవానుడు. శనివారానికి అధిపతి శనిదేవుడు. ప్రతిరోజూ శనిభగవానుని ఆరాధించడం వల్ల క్రమశిక్షణ, చేసిన కష్టానికి తగిన ప్రతిఫలం, దీర్ఘకాలంలో అభివృద్ధిని సాధించవచ్చు.

రాహువుజ్యోతిష శాస్త్రం ప్రకారం రాహువు ఛాయాగ్రహం. మనకు ఏదైనా గందరగోళ పరిస్థితి ఎదురైనప్పుడు రాహువును పూజిస్తే గందరగోళాన్ని తొలగించి, జీవితంలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించే శక్తిని ప్రసాదిస్తాడు.కేతువుజ్యోతిష శాస్త్రం ప్రకారం కేతువు కూడా ఛాయాగ్రహమే! కేతువు గతజన్మల పాపఫలాన్ని తగ్గిస్తాడని విశ్వాసం. అందుకే కేతువును ఆరాధించడం వల్ల జీవితంలో పాపఫలంగా ఎదురయ్యే సమస్యలు తొలగి సానుకూలత పెరుగుతుంది.

నవగ్రహ ఆరాధన ఫలంఆలయానికి వెళ్లినప్పుడు ముందుగా నవగ్రహ మండపానికి వెళ్లి నవగ్రహాలకు ప్రదక్షిణలు చేయడం ఎంతో ముఖ్యం. నవగ్రహ శ్లోకాలు చదువుకుంటూ 9 కానీ 11 కానీ ప్రదక్షిణలు చేయాలి. నవగ్రహాలను ఎప్పుడూ తాకరాదు. నవగ్రహాలకు ప్రదక్షిణలు చేయడం పూర్తయ్యాక కాళ్లు కడుక్కోవాలి అంటారు కానీ అది కేవలం అపోహ మాత్రమే! నవగ్రహాలకు ప్రదక్షిణలు చేగురుడు. ఒక్క గురుగ్రహం అనుకూలత ఉంటే యడం పూర్తయ్యాక ఆలయంలోని మూలవిరాట్టును దర్శించుకోవడం ప్రధానం. జీవితంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించడానికి కావాల్సిన శక్తిని, ధైర్యాన్ని పొందడానికి, శారీరక మానసిక ఆరోగ్యాలు పొందడానికి నవగ్రహాల ఆరాధన తప్పనిసరిగా చేయాలని పండితులు చెబుతారు. మనం కూడా నవగ్రహాలను ఆరాధించి సుఖశాంతులను పొందుదాం.శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

ఐఫోన్ డ్యూయో క్రేజ్: రెండు వారాల్లోనే లక్షకు పైగా యాప్‌లు రెడీ!



యాపిల్ సంస్థ ఇటీవలే మార్కెట్లోకి విడుదల చేసిన మొట్టమొదటి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యూయో' కు గ్లోబల్ డెవలపర్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మార్కెట్లోకి వచ్చిన కేవలం రెండు వారాల వ్యవధిలోనే ఈ పరికరం కోసం లక్షకు పైగా (1,00,000+) యాప్‌లు ఆప్టిమైజ్ చేసినట్లు యాపిల్ సంస్థ ప్రకటించింది.మ్యాక్ రూమర్స్ నివేదిక ప్రకారం, యాపిల్ వరల్డ్‌వైడ్ డెవలపర్ రిలేషన్స్ వైస్ ప్రెసిడెంట్ సూసన్ ప్రెస్కాట్ మాట్లాడుతూ, ప్రస్తుతం యాప్ స్టోర్‌లో ఈ సంఖ్య రోజురోజుకూ వేగంగా పెరుగుతోందని, ప్రతిరోజూ వేలాది సరికొత్త యాప్‌లు తోడవుతున్నాయని పేర్కొన్నారు. కొత్త ఫోల్డబుల్ స్క్రీన్ పరిమాణానికి సంపూర్ణంగా సరిపోయేలా డెవలపర్లు ఇంత వేగంగా యాప్‌లను రీడిజైన్ చేయడం పట్ల యాపిల్ హర్షం వ్యక్తం చేసింది.స్క్రీన్లక అనుగుణంగా అద్భుతమైన డిజైన్: ఈ 1 లక్షకు పైగా యాప్?లు అన్నీ లేదా అంతకంటే తరువాతి వెర్షన్లను ఉపయోగించి రూపొందించినవే. ఇవి ఐఫోన్ డ్యుయో లోపలి (ఇన్నర్ స్క్రీన్), వెలుపలి (ఔటర్ స్క్రీన్) పరిమాణానికి అనుగుణంగా స్క్రీన్ మొత్తం పరిపూర్ణంగా డిస్‌ప్లే అవుతాయి. అంతేకాకుండా, స్క్రీన్ పైభాగంలోని స్టేటస్ బార్‌లో కంట్రోల్స్ అన్నీ ల్యాండ్‌స్కేప్ లేదా పోర్ట్రెయిట్ మోడ్‌లో చాలా కచ్చితంగా అమరి ఉంటాయి.ప్రపంచవ్యాప్తంగా డెవలపర్ల వర్క్‌షాప్‌లు: ఐఫోన్ డ్యూయో ఫోల్డబుల్ స్క్రీన్‌కు అనుగుణంగా యాప్‌లను ఆప్టిమైజ్ చేయడం కోసం యాపిల్ సంస్థ ప్రపంచవ్యాప్తం గా 19 ప్రధాన నగరాల్లో ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వహించింది. ఇందులో వేలాది మంది డెవలపర్లు పాల్గొని, డిజైన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి తమ యాప్‌ల కోడింగ్‌ను అప్‌డేట్ చేశారు.పాపులర్ యాప్స్ అన్నీ రెడీ!: మైక్రోసాఫ్ట్‌కు చెందినవంటి యాప్‌లు అన్నీ ఇప్పటికే ఐఫోన్ డ్యూయో కోసం అప్‌డేట్ అయ్యాయి. వీటితో పాటు వంటి నిత్యం వాడే ప్రముఖ యాప్?లు కూడా సరికొత్త ఫోల్డబుల్ డిజైన్‌తో ఐఫోన్ డ్యూయోలో రన్ అవ్వడానికి సిద్ధమయ్యాయి.బ్యాడ్జ్: ఈ ఫోన్ కోసం పూర్తిగా ఆప్టిమైజ్ చేసిన యాప్?లను వినియోగదారులు సులభంగా గుర్తించేందుకు వీలుగా యాప్ స్టోర్ పేజీలో అనే ప్రత్యేక బ్యాడ్జ్‌ను కేటాయించారు. అలాగే, సరికొత్త ఆూా 27.2 అప్‌డేట్‌తో ఈ ఫోన్ కోసం సపోర్ట్ కూడా లభించింది. దీనివల్ల ్‌లో డ్రాయింగ్ వేయడం, యాప్స్‌లో నోట్స్ రాసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ప్రివ్యూ యాప్స్ ద్వారా డాక్యుమెంట్ మార్కప్ కూడా చేసుకోవచ్చు.ఇంకా ఆప్టిమైజ్ కాని యాప్స్ ఎన్నో!: యాప్ స్టోర్‌లో లక్షలాది యాప్‌లు ఉన్నప్పటికీ, ఇంకా చాలావరకు ఐఫోన్ డ్యూయోకు అనుగుణంగా ఆప్టిమైజ్ కాలేదు. వీటిలో కింద కొన్ని క కూడా ఉన్నాయి:

మీ భార్య లేదా భర్త ప్రవర్తనలో "మార్పులు" వచ్చాయా - రిలేషన్‌లో మూడో వ్యక్తి ఉన్నట్లేనట!

: ఎప్పుడు, ఎక్కడ, ఎవరి మీద పుడుతుందో చెప్పలేని భావం 'ప్రేమ'. ఈ లవ్? భార్యాభర్తల మధ్య ఉంటే వాళ్ల బంధం కలకాలం నిలిచి ఉంటుంది. కానీ ప్రేమ పేరుతో మూడో వ్యక్తిపై కలిగే వ్యామోహం చాలా జంటల మధ్య చిచ్చు పెడుతుంది. దీని కారణంగానే విడాకులు ఇచ్చుకోవడం, ఒకరిని ఒకరు చంపుకోవడం వంటివి ప్రస్తుత సమాజంలో ఎక్కువయ్యాయి. అయితే ప్రతి చిన్న విషయానికీ భాగస్వామిపై అనుమానం పెంచుకోకుండా.. వారు చేసే కొన్ని పనులు, ప్రవర్తన ఆధారంగా వారి జీవితంలో మూడో వ్యక్తి ఉన్నారో? లేదో? గుర్తించవచ్చంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అదెలాగో ఇప్పుడు చూద్దాం.

ప్రతిదీ రహస్యమేనా?: భార్యాభర్తల మధ్య ఎలాంటి రహస్యాలూ ఉండకూడదంటుంటారు. ఎందుకంటే ప్రతి విషయం గురించి ఇద్దరికీ తెలిస్తేనే అనుమానాలకు తావు లేకుండా అన్యోన్యంగా ముందుకు సాగుతారు. అయితే ఉన్నట్లుండి తమ పార్ట్?నర్? ప్రవర్తనలో మార్పులు ఏమైనా వచ్చినా, ప్రతీ విషయంలో రహస్యంగా ప్రవర్తించినా అనుమానించడంలో తప్పు లేదని చెబుతున్నారు నిపుణులు.

ఆ చిరాకు మీపై రుద్దితే..!: దాంపత్య బంధంలో చిరాకు, పరాకులు సహజం. ఈ క్రమంలోనే కొన్నిసార్లు ఒకరిపై ఒకరు చిరాకు పడటం, కాసేపయ్యాక కలిసిపోవడం.. ఇది సహజంగా జరిగే ప్రాసెస్?. అయితే అలా కాకుండా భార్యా/భర్త కనిపిస్తే చిరాకు పడడం, లవర్? కనిపించకపోయినా, మాట్లాడకపోయినా.. ఆ చిరాకునూ మీపై రుద్దడం, ఇలా ఎటుతిరిగీ



మిమ్మల్ని ఓ దోషిగా చిత్రీకరించాలన్న ఉద్దేశంతో మీపై లేనిపోని నిందలు వేయడం, బాధపెట్టడం చేసినట్లయితే.. అలర్ట్? కావాలంటున్నారు. ఎందుకంటే మీ భాగస్వామి మిమ్మల్ని వదిలించుకోవాలని చూస్తున్నారన డానికి ఇవి సంకేతమంటున్నారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు.. మీ పార్టనర్? విషయంలో ఏమైనా అనుమానంగా అనిపిస్తే దాన్ని నివృత్తి చేసుకొని అడుగు ముందుకేయడం మంచిదంటున్నారు.

పదే పదే తన ప్రస్తావనే!: భార్యాభర్తలంటే.. ఒకరిలో ఒకరికి నచ్చిన అంశాలు, పిల్లల భవిష్యత్తు, ఆఫీసు విషయాలు, రొమాంటిక్? మాటలు మాట్లాడుకోవాలి. అలాకాకుండా సమయం సందర్భం లేకుండా, ప్రస్తావన వచ్చినా, రాకపోయినా పార్టనర్? మరో వ్యక్తి గురించి పదే పదే మాట్లాడుతున్నా, వారిలోని మంచి విషయాలు చెబుతూ ఎమోషన్? అయినా, ఆ వ్యక్తి పట్ల ప్రత్యేకమైన ఆసక్తి ఉందేమోనని అనుమానించడంలో తప్పు లేదంటున్నారు.మిమ్మల్ని దూరం పెడుతూ: అప్పటిదాకా ప్రతి విషయంలో మీకు, మీ నిర్ణయాలకు విలువ ఇచ్చినవారు.. సడెన్?గా దూరం పెట్టినప్పుడు అనుమానం రావడం కామన్?. ముఖ్యంగా ఫైనాన్స్? విషయాల్లో గోప్యత పాటించడం, కీలక విషయాల్లో సైతం నిర్ణయం అదగకపోవడం, కలిసి సమయం గడుపుదామని ఆసక్తి చూపినా ఇంట్రస్ట్? చూపించకపోవడం, ఏకాంతంగా ఉండాల్సిన సమయంలోనూ దూరం పెట్టడం వంటి సందర్భాలు మీకంటే మరో వ్యక్తికి ప్రాధాన్యమిస్తున్నారనడానికి సంకేతంగా

‘దేశంలో వాయు కాలుష్యం వల్ల 20 లక్షల మరణాలు’



న్యూ ఢిల్లీ : దేశంలో వాయు కాలుష్యం తీవ్ర ఆరోగ్య సంక్షోభంగా మారుతోందని కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. 2023లో భారత్? సుమారు 20 లక్షల మరణాలను వాయు కాలుష్యమే కారణమని పరిశ్రమల సమాఖ్య ఫిక్కీ, కన్సల్టింగ్ సంస్థ ఈవై నివేదిక వెల్లడించినట్లు పేర్కొంది. ఈ అంశంపై మోదీ సర్కార్? నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. ఫక్కీ-ఈవై రూపొందించిన నివేదికను ప్రస్తావిస్తూ జైరాం రమేశ్ సోమవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.’వాయు కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మరణాలపై కేంద్ర ప్రభుత్వం చాలాకాలంగా వాస్తవాలను అంగీకరించడం లేదు. పార్లమెంటులోనూ, బయటా పలు అధ్యయనాలను భారత్?కు ప్రత్యేకమైనవి కావనే కారణంతో ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎంత ముఖ్యమో, ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే పరిస్థితులు కల్పించడం అంతకంటే ముఖ్యం. పీఎం2.5 సూక్ష్మ ధూళి కణాలు దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రాణాంతకంగా మారాయి’ అని జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు.కాలుష్య నియంత్రణకు మూడు సూచనలుఫిక్కీ-ఈవై నివేదిక నేపథ్యంలో దేశవ్యాప్తంగా వాయు కాలుష్య నియంత్రణకు మూడు కీలక మార్పులు చేపట్టాలని జైరాం రమేశ్ సూచించారు.ప్రమాణాల కఠినతరం: పీఎం2.5, ఓజోన్ కాలుష్యానికి సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మార్గదర్శకాలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలను సవరించాలి.జాతీయ కార్యక్రమంలో మార్పులు: జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం (ఎన్‌సీఏపీ)ను పునర్వ్యవస్థీకరించి, సూక్ష్మ ధూళి కణాలు, ఓజోన్ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలి.కొత్త చట్టం: 1981 నాటి వాయు (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం స్థాన ంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యమి చ్చే సమగ్ర స్వచ్ఛ వాయు చట్టాన్ని తీసుకురావాలి. దిల్లీ కాలుష్యంపై పవన్ ఖేడా విమర్శలుదేశ రాజ ధానిలో వాయు కాలుష్యం అదుపు తప్పుతు న్నా ప్రభుత్వాలు సమర్థం గా చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా విమర్శి ంచారు. దిల్లీలో కేంద్రంతో పాటు రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలో ఉన్నందున కాలుష్య సమస్యకు ఇతరులను బాధ్యులుగా చూపే అవకాశం లేదన్నారు. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ పరస్పరం విమర్శించుకున్నాయని, కానీ ప్రజలు మాత్రం కాలుష్యంతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విధించిన ఆంక్షలను అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం జరుగుతోందని ప్రశ్నించారు. ఇది పాలనా వైఫల్యమా? లేక న్యాయస్థానం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోకపోవడమా? అని నిలదీశారు.టపాసులకు అనుమతులపై రషీద్ అల్వీ ఆగ్రహందీపావళి సందర్భంగా టపాసులు కాల్చేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించడంపైనా కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రమాదకర స్థాయిలో కాలుష్యం ఉన్నప్పుడు బాణసంచా కాల్చేందుకు అనుమతులు ఇవ్వడం ప్రజారోగ్యానికి హానికరమని అన్నారు. అధికారం, ఓట్ల కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు సూచించిన సమయ పరిమితి సూత్రప్రాయంగా సరైనదేనని, అయితే దాన్ని ప్రజలు పాటించకపోవడం మరో సమస్యని పేర్కొన్నారు. బాణసంచా కాల్చేందుకు అనుమతులు ఇచ్చే వారిని ప్రజల శత్రువులుగా భావిస్తానని వ్యాఖ్యానించారు.దిల్లీలో 400కు చేరువైన ఏక్యూఐదీపావళి వేడుకల మరుసటి రోజు సోమవారం ఉదయం దిల్లీలో గాలి నాణ్యత తీవ్రంగా పడిపోయింది. వాయు నాణ్య త సూచీ (ఏక్యూఐ) 400 మార్కును తాకడంతో రాజధానిలోని పలు ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. తెల్లవారుజామున రహదారులపై దృశ్యమానత కూడా తగ్గిపోయింది. గాలి నాణ్యత ‘సీవియర్’ (తీవ్ర) స్థాయికి చేరువ కావడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

యూపీ ఎన్నికలు.. 209 నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఖరారు



యూపీ : వచ్చే ఏడాది యూపీ ఎన్నికలకు అధికార బీజేపీ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. దీపావళి ముగిసిన వెంటనే కార్యరంగంలోకి దిగింది. ఇప్పటికే 209 స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఖరారైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తుది అనుమతుల కోసం ఈ జాబితాను కేంద్ర నాయకత్వానికి పంపించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 300 పైచిలుకు స్థానాల్లో విజయం సాధించి మూడోసారి అధికార పగ్గాలు చేపట్టే లక్ష్యంగా బీజేపీ వడివడిగా అడుగులు వేస్తోంది.దీపావళి ముగిసిన మరుసటి రోజే రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభించింది. మొత్తం 403 స్థానాలకు గాను 209 స్థానాల్లో ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేసినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో అభ్యర్థులకు ప్రచారానికి, ప్రజలతో మమేకం అయ్యేందుకు తగినంత సమయం ఉండాలనే లక్ష్యంతో ముందుగా అభ్యర్థుల జాబితాను రాష్ట్ర నాయకత్వం సిద్ధం చేసినట్లు సమాచారం.జాతీయ మీడియా కథనాల ప్రకారం, తొలి దశలో అభ్యర్థులుగా ఖరారైన వారిని ఏ కేటగిరీగా పార్టీ పరిగణిస్తోందని సమాచారం. సీఎం యోగితో సమాలోచనల అనంతరం వీరి పేర్లు ఖరార య్యాయి. కేంద్ర నాయకత్వం నుంచి తుది అనుమతులు రాగానే అభ్యర్థులకు ఎన్నికల ఏర్పాట్లు చేసుకునేందుకు రాష్ట్ర నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఈసారి ఎన్నికల్లో పార్టీ నాయకత్వం రాష్ట్రంలోని మహిళా ఓటర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్యాకేజీ తెస్తున్నామని సీఎం యోగి ఆదివారం నాడు ప్రకటించిన విషయం తెలిసిందే.

వందేళ్ల ప్రస్థానంలో స్వార్థం లేని ‘స్వయంసేవకులే’ ఆర్ఎస్ఎస్‌కు గుర్తింపు:



న్యూ ఢిల్లీ :వందేళ్ల ప్రస్థానంలో స్వార్థం లేని ‘స్వయంసేవకులే’ ఆర్ఎస్ఎస్‌కు అసలైన గుర్తింపు అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భాగవత్ వ్యాఖ్యానించారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ శ్రేయస్సు కోసమే పనిచేసేవారే ప్రచారకులని పేర్కొన్నారు. ఈరోజు (సోమవారం) నాగ్‌పూర్ నాగరిక్ సహకారి బ్యాంక్ నూతన ఆడిటోరియాన్ని మోహన్ భాగవత్ ప్రారంభించి, ప్రసంగించారు.ప్రావిన్స్ అసెంబ్లీలో ఇబ్రహీం వాదించారు..1930లలో ఆర్ఎస్ఎస్‌పై తొలి నిషేధ యత్నం నాటి ఆసక్తికర ఘట్టాన్ని ఈ సందర్భంగా మోహన్ భాగవత్ గుర్తుచేశారు. నాటి రోజుల్లో ఆర్ఎస్ఎస్‌ను సమర్థించే స్వయంసేవకులు, భావజాల మద్దతుదారులు గానీ సెంట్రల్ ప్రావిన్స్ అసెంబ్లీలో లేరని చెప్పుకొచ్చారు. ఆర్ఎస్ఎస్‌పై తొలి నిషేధయత్నం జరిగినప్పుడు సభలో మద్దతు తెలిపిన ఏకైక వ్యక్తి ఇబ్రహీం అని ప్రస్తావించారు. ఆర్ఎస్ఎస్ మతతత్వ సంస్థ కాదని, నిషేధించవద్దని నాటి సెంట్రల్ ప్రావిన్స్ అసెంబ్లీలో ఇబ్రహీం వాదించారని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

దీపావళి వేళ భారీ అగ్నిప్రమాదాలు- మూడు వేర్వేరు ఘటనల్లో 18 మంది మృతి



న్యూ ఢిల్లీ : దీపావళి పండుగ ముగిసిన మరుసటి రోజు మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్?లో వరుస అగ్నిప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవా రుజాము వరకు మూడు వేర్వేరు ప్రాంతాల్లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనల్లో చిన్నా రులు, మహిళలు సహా మొత్తం 18 మంది ప్రా ణాలు కోల్పోయారు. సియోనీ, కట్నీ జిల్లాల్లో జరిగిన ప్రమాదాల్లో రెండు కుటుంబాలకు చెందిన 12 మంది మృతిచెందగా, ఉత్తర ప్రదేశ్‌లో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొనడంతో మంటలు చెలరేగి ఆరుగురు సజీవదహనమ య్యారు.సియోనీలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి సియోనీ జిల్లా ఛపారా పట్టణంలోని మహావీర్ వార్డులో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం జరిగింది. జైన ఆలయం సమీపంలో బంగారు ఆభరణాల వ్యాపారి కుందన్‌లాల్ సోనీకి చెందిన మూడు అంతస్తుల భవనంలో ఉదయం 4 నుంచి 4.30 గంటల మధ్య మంటలు చెలరే గాయి. ఆ సమయంలో ఇంట్లో పది మంది ఉండగా, ఆరుగురు మృతిచెందారు. మరో నలుగురిని సహాయక బృందాలు సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయి. మృతులను కుందన్‌లాల్ సోనీ (75), ఆయన భార్య రాజ్‌కుమారి సోనీ (65), రీతూ సోనీ (42), స్మృతి సోనీ (40), సూర్య సోనీ (45), ఆదిత్య సోనీ (16)గా గుర్తించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఓ మైనర్ ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే ప్రాణనష్టం జరిగింది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.కట్నీలో తల్లి ఒడిలోనే శిశు వు మృతి కట్నీ జిల్లాలోని బర్హి పట్టణంలో మరో విషాద ఘటన జరిగింది. మూడు అంతస్తుల భవనంలోని ప్లాస్టిక్ దుకాణంలో అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే భవనం మొత్తం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులను దుకాణం నిర్వహిస్తున్న పురాణ్ అగర్వాల్ (77), ఆయన భార్య చంద్రకళ (74), కోడలు పూనమ్, మనవరాళ్లు ఆర్య (14), అన్వి (6), రెండు నెలల పసికందుగా గుర్తించారు. మంటలు వ్యాపించిన సమయంలో పసికందు తల్లి పూనమ్ ఒడిలోనే ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తల్లితో పాటు చిన్నారి కూడా ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది. ఈ ఘటనతో పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి.యూపీలో కారు దగ్ధం ఆరుగురు సజీవదహనం ఉత్తరప్రదే శ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో సోమవారం మరో ఘోర ప్రమాదం జరిగింది. షామ్లీ హైవేపై వెళ్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు సజీవదహన మయ్యారు. సమాచారం అందుకున్న పోలీసు లు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసి జిల్లా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే వారు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దుకాణాల పైన ఉన్న ఇంట్లో పది మంది కుటుంబ సభ్యులు చిక్కుకుపోయారు.హాయక చర్యలు చేపట్టారు. పది మందినీ బయటకు తీసుకొచ్చినప్పటికీ, 107 ఏళ్ల వృద్ధుడు మోహన్‌లాల్ తీవ్రంగా పొగ పీల్చడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఆయనను ప్రభుత్వ చరక్ భవన్ ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

బంగ్లాకు తిరిగి వెళ్లేందుకు హసీనా ప్లాన్ కొత్త పాస్‌పోర్ట్ కోసం దిల్లీలో దరఖాస్తు



న్యూ ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా డిసెంబర్‌లో తన స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతోన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా తనకు కొత్త పాస్‌పోర్ట్, జాతీయ గుర్తింపు కార్డు జారీ చేయాలని కోరుతూ దిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. 2024లో ఆగస్టులో బంగ్లాదేశ్‌లో చెలరేగిన తీవ్ర ఆందోళనల కారణంగా 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి హసీనా భారత్‌కు వచ్చారు. రెండేళ్ల తర్వాత బంగ్లాదేశ్ అధికారులతో తొలిసారి అధికారిక సంప్రదింపులు జరిపారు. లండన్‌కు చెందిన మ్యాట్రిక్స్ ఛాంబర్స్‌లోని హసీనా తరపు న్యాయవాదులు దిల్లీలోని బంగ్లాదేశ్ తాత్కాలిక హైకమిషనర్ ప్రీతి రెహ్మాన్‌కు లేఖను సమర్పించారు. ఆమె స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు వీలుగా కొత్త పత్రాలను జారీ చేయాలని ఆ లేఖలో కోరారు. బంగ్లాదేశ్ పౌరురాలిగా ఆమెకున్న హక్కులను, అంతర్జాతీయ మానవ హక్కుల నిబంధనలను ప్రస్తావిస్తూ ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లి అక్కడి కోర్టులో లొంగిపోవాలని హసీనా భావిస్తున్నట్లు సమాచారం. అవసరమైన ప్రక్రియలన్నీ పూర్తయిన తర్వాత ఆమె ప్రయాణ తేదీని ప్రకటిస్తామని ఆమె తరపు న్యాయవాదులు వెల్లడించారు.“హసీనాను స్వదేశానికి తిరిగి రావడం దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. గత ప్రభుత్వం ఆమె పత్రాలను రద్దు చేసినందున, హసీనా బంగ్లాదేశ్ పౌరురాలిగా తన ప్రాథమిక హక్కులను తిరిగి పొందేందుకు అవసరమైన పత్రాలను స్వీకరించాలని ఎదురుచూస్తున్నారు. ఆమె డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్‌కు తిరిగి రావాలని నిశ్చయించుకున్నారు. ఆమె నిస్సందేహంగా స్వదేశానికి తిరిగి వస్తారు.” అని హసీనా సహాయకుడు అబు ఒబైదా అరిన్ తెలిపారు. అయితే, హసీనా నిర్ణయంపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి వెంటనే ఎలాంటి స్పందన లేదు.మా దృష్టిలో హసీనా ఎప్పటికీ నేరస్థురాలే: బంగ్లాదేశ్ ఇదిలా ఉండగా, అంతకుముందు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న విషయంపై బంగ్లాదేశ్ న్యాయశాఖ మంత్రి అసదుజ్జమాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దోషిగా తేలిన హసీనాను భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు తిరిగి తీసుకురావడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. హసీనాను తమకు అప్పగించాలని కోరుతూ భారత్‌కు ఇప్పటికే పలుమార్లు లేఖ రాసినట్లు తెలిపారు. అయినా ఎటువంటి సమాధానం రాలేదని అన్నారు. తన దృష్టిలో హసీనా ఒక నేరస్థురాలని ఆయన పేర్కొన్నారు. తమ దేశ ట్రైబ్యునల్ ఆమెను దోషిగా నిర్ధారించిందని చెప్పారు. భారత్ నుంచి హసీనాను తిరిగి రప్పించేందుకు తమ ప్రభుత్వం చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటోందని, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తామని స్పష్టంచేశారు. ఈ విషయంలో తన శాఖకు నేరుగా సంబంధం లేకపోయినా, భారత్‌తో ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందం ప్రకారం బంగ్లాదేశ్ హోంశాఖ దీనిని పర్యవేక్షిస్తోందని తెలిపారు.’నా దృష్టిలో హసీనా ఒక నేరస్థురాలు. మా ట్రైబ్యునల్ ఆమెను దోషిగా నిర్ధారించింది. బంగ్లాదేశ్ ప్రజలలో ఇదే ఆమెకు ఉన్న గుర్తింపు. హసీనాను ఎప్పటికైనా, ఎలాగైనా బంగ్లాదేశ్‌కు తీసుకువస్తాం. తగినశిక్ష విధిస్తాం. కానీ ఈ విషయంలో న్యాయ శాఖకు ప్రత్యక్ష ప్రమేయం ఉండదు. ఎందుకంటే ఆమె మరో దేశంలో ఉన్నారు కాబట్టి దీనిని హోం మంత్రిత్వ శాఖ చూసుకుంటోంది. ఒకవేళ వారు ఆమెను మాకు అప్పగిస్తే ఎటువంటి భావోద్వేగాలకు తావులేకుండా ఈ విషయాన్ని చట్టప్రకారం పరిష్కరిస్తాం. మరోవైపు హసీనా అప్పగింతపై బంగ్లాదేశ్ నుంచి అభ్యర్థనలు అందినట్లు భారత్ గతంలోనే ధ్రువీకరించింది. అయితే ఆమెను అప్పగించే విషయంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించలేదు.

ముస్లిం రైతు ఇచ్చిన పాలు తాగిన అస్సాం సీఎం



అస్సాం:అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఒక ముస్లిం రైతు ఇచ్చిన పాలను వేదికపైనే తాగారు. ఈనెల 7న నాగావ్ జిల్లా సమాగురిలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఈ ఘటన జరిగింది. తన సొంత డెయిరీ ఫామ్‌లో ఉత్పత్తి చేసిన పాలను ముహమ్మద్ సోహబ్ అలీ అనే రైతు.. ముఖ్యమంత్రి హిమంతకు అందజేశారు. ‘అవి ఆవు పాలా? గేదె పాలా?’ అని హిమంత అడగ్గా.. ఆవు పాలని రైతు సమాధాన మిచ్చాడు. దీంతో హిమంత ఆ బాటిల్ నుంచి కొంత పాలు తాగారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఆయన ఎక్స్‌లో షేర్ చేశారు. సోహబ్ అలీ ఇచ్చిన బహుమతిని ‘డెయిరీ లిషియస్ గిఫ్ట్’ గా అభివర్ణించారు. పాడి రైతులు లాభదాయకంగా వ్యాపారం నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటోందని తెలిపారు. అస్సాంలో రోజువారీ పాల ఉత్పత్తిని 10 లక్షల లీటర్లకు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ డోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

న్యూఢిల్లీ:భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది.”దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం” అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌ను ప్రస్తావిస్తూ “డోభాల్ డాక్ట్రిన్”ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001-2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు.

88 రోజులైనా ఇంకా ముగియని పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



న్యూ ఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసినప్పటికీ, అధికా రికంగా ‘ప్రోరోగ్’ (సమావేశాల ముగింపు ప్రకటన) కాకుండా రికార్డు స్థాయిలో 88 రోజులుగా కొనసాగుతుండటం దేశ పార్లమెంటరీ చరిత్రలో ఒక అరుదైన రికార్డుగా నిలిచింది. ఆగస్టు 13న లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధికంగా వాయిదా పడ్డాయి. అయినప్పటికీ ఇప్పటివరకు ఈ సమావేశాలను అధికారికంగా ముగించలేదు. దీంతో 2008 నాటి 87 రోజుల పాత రికార్డు బద్దలు అయ్యింది. సోమవారం ఉదయానికి పార్లమెంట్ ఉభయ సభలు ప్రోరోగ్ కాకపోవడం ఈ రికార్డ్ నమోదైంది.ఆ రాజ్యాంగ సవరణ కోసం ప్రోరోగ్ చేయలేదా?వర్షాకాల సమావేశాలకు అధికారికంగా ముగింపు ప్రకటించకపోవడం వల్ల పార్లమెంట్‌ను తక్కువ వ్యవధిలోనే తిరిగి సమావేశపర్చే అవకాశం ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు సంబంధించి రాజ్యాంగ సవరణను చేపట్టేందుకు మోదీ ప్రభుత్వం ఇలా చేస్తోందని భావిస్తున్నారు. 131వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) చేపట్టి లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచాలని కేంద్ర సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది.
గతంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏప్రిల్ 17న జరిగిన ప్రత్యేక సమావేశంలో మహిళలకు 2029 నుంచి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. మహిళా రిజర్వేషన్ చట్టం సవరణ బిల్లు అవసరమైన మెజారిటీని సాధించలేక విఫలమైంది. అందుకే మరోసారి ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి నెగ్గించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మద్దతు కోసం ఇప్పటికే విపక్షంలోని పలు పార్టీలు, డీఎంకే, ఎన్‌సీపీ(శరద్ పవార్) వర్గంతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ క్రమంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ప్రోరోగ్ చేయకుండా ఉంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జారీ చేయలేదంటూ ప్రశ్నించింది. సాధారణంగా లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లో ప్రోరోగేషన్ ప్రక్రియ పూర్తవుతుందని గుర్తు చేసింది. డీలిమిటేషన్‌తో ముడిపడిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రత్యేక సమావేశంలో ఆమోదించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవసరమైన మూడింట రెండొంతుల మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నారా? అని ప్రశ్నించింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email:prajaabalamnews@gmail.com